శ్రీ

భాగవతము

హరిభట్టారక ప్రణీతము

ఏకాదశస్కంధము

శా. శ్రీ రాజత్కుచకుంభ యుగ్మ నిహిత శ్రీగంధ సంవాసితో
దార స్వీయభుజాంతరాళ విచలద్రత్నప్రభారంజితుఁ
గారుణ్యైక నివాసు వాసవపయోనాథాదిసంసేవితుఁ
గారావంబున సన్నుతింతుఁ ద్రిగజత్కల్యాణమూర్తిన్ హరిన్. 1

క. మనమున రఘునాయక పద
వనరుహ యుగళంబు దలఁచి వైభవలీలన్
దినదినము హర్షమందెడి
హనుమంతుని సన్నుతింతు ననురాగమునన్. 2

సీ. గురుతరమాణిక్య కుండలద్వయదీప్తి
మండితగండ యుగ్మంబువాని
బాలభానుప్రభా భాసుర సంరక్త
సలలిత వక్త్రాంబుజంబువాని
కాంచనశైల సంకాశదేహమున య
జ్ఞోపవీతంబు చెన్నొందువాని
కౌపీనమేఖలా కలితకటిస్థల
స్థాపితపుష్పగుచ్ఛములవాని
వాలరోమాగ్ర నిర్భిన్న వారివాహ
సంఘనిష్ఠుర నిర్ఘోష చలితభువన
నిర్జితేంద్రాది సన్నుత నిజచరిత్రు
బాహుబలవంతు హనుమంతుఁ బ్రస్తుతింతు. 3

శా. బంధూకప్రసవాతిరక్తసదనుం బ్రఖ్యాతునిం రాముహృ
ద్బంధున్ వాయుతనూభవున్ దలఁచి విద్వత్కోటి మద్వాగ్విభూ
తిం ధాత్రిన్వి నుతింప భాగవతమం దేకాదశద్వాదశ
స్కంధంబుల్ దెనిఁగింతుఁ బూర్వకథిత స్కంధానుసారంబునన్. 4

క. మారుతసుతుఁ డఁట కృతిపతి
పారీణత భాగవతము పలికెడి దఁట యీ
సారస్య మిచట గల్గఁగ
వేఱొక మార్గమునఁ బోవు వెఱ్ఱియుఁ గలఁడే. 5

క. శ్రీ రాఘవపదసేవా
పారాయణ భక్తలోక బహుళాపన్ని
స్తారకరజనీచరసం
హారాధిక జయసనాథ హనుమన్నాథా! 6

వ. నారాయణ చరణకమల ధ్యానామృతపాన పరవశులగు శౌనకాది
మునివరులకు సకలవేద వేదాంత పురాణేతిహాస కథావ్యాఖ్యానవైఖరీ
సమేతుం డగు సూతుం డిట్లనియె; నట్లు పరీక్షిన్నరేంద్రునకు శుక
యోగీంద్రుం డిట్లనియె. 7

క. జననవ్యాధుల కౌషధ
మనయంబును గర్మబంధహరణము తిరమై
వినుము నృపాలక! హరికథ
వినిపించెదఁ గర్ణములకు వేడ్కఁ దలిర్పన్. 8

సీ. అంతట శ్రీకృష్ణుఁ డధికసైన్యముఁ గూడి
సకలరాక్షస బలక్షయముచేసి
హర్షంబుతోడుత నఖిలభూభారంబు
మానిచి సురలు సమ్మతమునొంద
దుర్ద్యూత హేళనాదులు నిమిత్తముచేసి
పాండవకురుభూమిపాలబలము
లను జంపి నందాదులకును సంతోషంబు
కావించి లోకరక్షణముచేసి

యంతలోపల నిజభక్తులైన యాద
వుల సమూహంబు చెలరేఁగి పొదవఁ జూచి
ఋషుల శాపంబు దలపోసి రోషమంది
తద్వినాశము సేయంగ దలఁచి యపుడు. 9

మ. విదితుండై సకలామరుల్ పొగడ నుర్వీభారమున్ మాన్పుచు
ర్మదసంయుక్త వసుంధరాధిపతులన్ మర్దించి కంసాదులన్
దుదముట్టన్ వధియించి కృష్ణుఁ డతిసంతుష్టాత్ముఁడై యున్నచో
యదుసైన్యంబులు భూమిలోనను నసహ్యం బయ్యె నత్యుగ్రమై. 10

వ. ఇవ్విధంబున యశోదానందనుండు పూతన, కేశి, ప్రలంబ, తృణావర్త, శకట, ధేనుక, వత్స, ముష్టిక, చాణూర, కంస, సాల్వ, శిశుపాల దంతవక్త్రాదులం బరిమార్చి దుర్ద్యూతనిమిత్తంబునం గురుపాండవసైన్యంబుల నేపణంచి యంత నిజసేవాపరులైన యాదవులబలంబు లుదిలంబులై భూమికి వెక్కసంబులై ప్రక్కటిలుచు వర్తించునెడ వారలం జూచి మనంబున నిట్లనియె.

గీ. మత్సమర్పిత శక్తిచే మలయుఁ గాన
నన్యపరిభవమెఱుఁగ దీయదుబలంబు
వీరిఁ బరిమార్ప నేఁదక్క వేఱె మఱొక
దైవ మోపునె త్రిభువనాంతరములందు. 12

క. అని విప్రశాపమూలం
బున యాదవబలము నణఁచి భూభారము మా
న్పిన మీఁదఁ బరమపదమును
జనియెన్ వసుదేవసుతుఁడు సంరంభమునన్. 13

వ. అని పలికిన మునివరునకు రాజవరుం డిట్లనియె. 14

సీ. బ్రహ్మణ్యులై జగత్పావనమూర్తులై
వాసుదేవాంఘ్రి సేవాధురీణు
లగునట్టి యాదవులకు నెట్లు భూదేవ
శాపంబు దగిలె నాశాప మెట్లు

హరి మానవులేఁడయ్యె నఖిలలోకేశ్వరుఁ
డతనికి నమ్మృతంబయ్యె నెట్లు
యే మూలమున వచ్చె నీశాపకాలాగ్ని
నేరీతి హతమయ్యె నీబలంబు
నిట్టి వృత్తాంతమంతయు నేర్పడంగ
విమలవాక్ప్రౌఢిమతోడుత విస్తరించి
శ్రవణపుటయుగ్మమునకు నుత్సాహ మొదవ
నఖిలమునిలోకవంద్య నా కానతిమ్ము. 15

వ. అవి పలికిన నరపాలపుంగవునకు యతిపుంగవుం డిట్లనియె. 16

క. విను భూపాలక యాకథ
వినిపించెద మనములోన వేడుక పుట్టన్
ఘనతర మద్వాగ్విభవం
బునఁ దోఁచినకొలఁది నధిక మోదముతోడన్. 17

క. నిరుపమసుందర దేహము
ధరియించి సమస్తకర్మతత్పరుఁడై యా
చరణంబుచేసి ధర్మము
హరి మనమునఁ దలఁచె నణఁప యాదవబలమున్. 18

వ. ఆసమయంబున జటావల్కల జపమాలాదండకమండలు సహితులైన విశ్వామిత్ర, అశిత, కణ్వ, భృగ్వాంగీరస, కశ్యప, వామదేవ, అత్రి, వసిష్ఠ నారదాది మునివరులు స్వేచ్ఛావిహారంబున ద్వారకా నగరంబున కరుగుదెంచి, యందు మంజుశింజానమంజీర కీలిత వివిధ రత్నకాంతిచ్ఛటాపుంజ పింజరిత పాదాంబుజాత యుగళుండును ఝుణ ఝుణత్కార ముఖర రత్న ఘంటికాసమంచిత కటిస్థల విరాజమాన పీతాంబరాలంకృతుండును నానావిధరత్నహార దేదీప్యమాన వక్షస్థ్సల నిత్యనివాస లక్ష్మీసమాలోకన స్మితముఖాంబుజాతుండును అంబుజాత సమానకరకంకణ క్రేంకారసంకుల దశదిశాభ్యంతరుండును

అభ్యంతరనిలయ చతుర్దశభువన పరిపూర్ణుండును పూర్ణాబ్జమండల స్వచ్ఛకపోలస్థల విలంబమాన మకరకుండల ద్వయదీప్త శ్యామ లలితకంబుకంధరుండును కంధరపోత నికరశ్యామల నిజాకారభాసు రుండును సురనికరమౌళిరత్న నానావిధరంజిత పాదాభిరాముండును నిజకిరీట సముల్లసద్గారుత్మతమణి సహస్రద్యుతి పిశంగీకృత నిజాస్థాన ప్రదేశుండును కరుణారస పరిపూర్ణ కటాక్షవీక్షాసముజ్జ్వలుండును శంఖచక్రగదాసిశార్ఙ్గాద్యుదాయుధ ధరుండును మదనకోటిలావణ్య దేదీప్యమానుండునునైన యప్పుండరీకాక్షుం గనుంగొని తత్సమర్పితసవిన యార్ఘ్యపాద్యంబు లంగీకరించి హేమాసనసమాసీనులై మునివరులు వాసుదేవ సమ్ముఖంబున నిట్లనిరి. 19

క. దలమయిన కలుషజాతము
దొలఁగును భాగ్యంబులెల్ల దూకొనఁగలిగెన్
ఫలియించెను మాతపములు
ఫలములు నేఁ డంబుజాతపత్త్రశుభాక్షా. 20

చ. కలిగెను నేఁడు భాగ్యములు కంటిమి నీపదపద్మయుగ్మమున్
బొలిసెను పాపసంఘములు పోయె నవిద్య సమస్తయోగి హృ
జ్జలరుహ మధ్యవర్తి వగు శాశ్వతమౌ నిజమూర్తి నిచ్చటన్
నెలకొని చూడఁగల్గె నిదె నిర్మలమైన విలోచనంబులన్. 21

సీ. ఒకవేళఁ బరమాణువులకన్న మిక్కిలి
సూక్ష్మరూపముదాల్చి సూక్ష్మమగుదు
వొకవేళ విభురూప మొనరించి వేడ్కతో
విశ్వంభరుండవై వెలయుచుందు
వొకవేళ సగుణంబు నొంది రుద్రాదులు
వినుతింపనుందువు విమలచరిత
యొకవేళ నిర్గుణయుక్తమై యోగీంద్ర
మానసంబులయందె కానఁబడుదు

విట్టిరూపంబు వాఁడని యెట్లు నిన్ను
నిశ్చయముతోడఁ దెలియంగ నేరవగునె
వామనాచ్యుత గోవింద వాసుదేవ
నీమహాత్త్వము నేము వర్ణింపఁగలమె. 22

సీ. నీనామకీర్తన నిఖిలమర్త్యస్తోమ
పాపతూలాహార్య పవనసఖుఁడు
నీపాద యుగభక్తి నిర్మలకమలాల
యాకర్షణంబున కాశ్రయంబు
నీగుణశ్రవణంబు నిబిడజన్మార్జిత
కర్మపాశచ్ఛేద కర్తరగును
భవదీయసద్భక్త పదసేవ ముక్తికి
బాటయేర్పఱుచు చొప్పరి ముకుంద
సర్వపరిపూర్ణ సర్వేశ సర్వతుల్య
నీ నిజాకార మిట్లని నిర్ణయింప
నెమ్మితోడుత వర్ణింప నిర్జరేంద్ర
హారవిరించాదులకునైన నలవియగునె ? 23

క. శ్రీనాయక నీనామము
నానావిధకర్మరోగనాశమునకు వి
న్నాణంబగు నౌషధ మిది
గానరు దుష్టాత్ములకట ! కంజదళాక్షా ! 24

వ. అని సన్నుతించిన మునివరుల వీక్షించి వసుదేవకుమారుం డిట్ల
నియె.

మ. భవరోగఘ్నము లిందుశేఖరహరిబ్రహ్మాది ధార్యంబు లు
త్సవసన్మంగళ కారణంబు లౌగి సంతాపఘ్నముల్ నిత్యసం
భవపాపచ్ఛిదముల్ జయప్రదము లెవ్వాటన్ మఱెల్లప్పుడున్
భవదీయాంఘ్రిసరోజసంజనిత విభ్రాజద్రజఃపుంజముల్. 25

క. ధరణీసురుల మనంబుల
పరితాపము మాన్పి వారి భక్తిని భజియిం
తుర యెవ్వరేని వారికి
సిరి యాయువు గలిగియుండుఁ జిరకాలంబున్. 26

వ. అని పలికి వెండియు, 27

క. విచ్చలవిడి మును లందఱు
నిచ్చట మామీఁది భక్తి నెలమి దలిర్పన్
విచ్చేసినకారణ మిది
చెచ్చెర నా కానతిండు శీఘ్రముతోడన్. 28

వ. ఇట్లు బలభద్రానుజుండు పలికిన మునులి ట్లనిరి.

క. వనజాతరమ్యలోచన
మునిహృదయాంతర్నివాస మోదముతోడన్
బనివింటిమి నిను దర్శిం
పను నింతకు నెక్కుడైన పనులుం గలవే. 29

వ. అని సన్నుతించి మునువరులు నిజనేత్రచకోరంబులచే వాసుదేవ
వదనచంద్రచంద్రిక పానంబుచేసి తద్విసృష్టులై ద్వారకానగరంబున
కనతిదూరంబున పిండారకంబను పుణ్యతీర్థంబున కరిగి రంత. 30

సీ. దర్పితులైన యాదవకుమారులు గూడి
జాంబవతీసూను సాంబుఁ బిలిచి
సకల భూషణములు సమకూర్చి వానిని
గామినిరూపంబుగా నొనర్చి
మూకలై నవ్వుచు మును లున్నచోటికిఁ
జని దుర్వినీతులై సాగి మ్రొక్కి
యడుగ సిబ్బితిపడి యట మాటుపడియున్న
దీగర్భవతియైన యింతి కెవ్వ
రుదయమయ్యెడ రూహించి హృదయమందు
నట్టి వృత్తాంత మంతయు నానతీయ
వలయు నని పల్కి ముందఱ నిలచినట్టి
డింభకులఁ జూచి మునులు సంరంభమునను. 31

కవిరాజ విరాజితము.

అని యదుబాలకు లాడిన మాటలు మునులందఱు నాత్మదలం
చినఁ బరిహాసముచిహ్నాలు దోఁచిన జిఱ్ఱనఁగోపము చిత్తములం
దెనయఁగ మోముల నెఱ్ఱలు దేరఁగ నీపశుబాలుర నీక్షణ చే
సిన యటమీఁదట జిహ్వల నిప్పులు చెచ్చెర రాలఁగఁ జెప్పి రయో!

క. వాలాయము యదుకుల ని
ర్మూలకరంబైన యట్టి ముసలం బొక డి
బ్బాలిక కుదయించుం బొం
డాలస్యము లే దటంచు నటఁ బల్కుటయున్. 33

వ. అంత మదోద్రేకాంధులైన యదుబాలకులు మునుల శాపదగ్ధులై వణంకుచు సాంబుకుక్షి సిక్షిప్త చేల గ్రంథిమోచనంబు సేయు సమయంబున ముసలం బొక్కటి భూతలంబంబునఁ బతితంబైన విస్మయం బంది, దానిం బట్టుకొని వాసుదేవసమక్షంబున కరుగుదెంచి ఏత త్కథావృత్తాంతం బెఱింగించిన నంత డాత్మకల్పితమాయారూపం బగుట యెఱింగియు నెఱుంగని యట్ల వారలం జూచి యిట్లనియె.

చ. మదిమదినుండి యాదవ కుమారకులెల్లను మూఁకమూఁకలై
మదమునఁ గన్నుఁగానక సముగ్రతపోమహిమానురక్తులై
పొదలెడు సన్మునీశ్వరుల బొంకఁగఁ జేయుద మంచు వారలం
గదియఁగఁ బోవఁగా దరలె గ్రక్కున శాపము నాశహేతువై. 35

ఆ. ఇట్టి విప్రశాప మేరీతినైనను
నడ్డుపెట్ట నొరుల కలవిగాదు
శర్వ కమలజాత శక్రాదు లైనను
దిరుగఁబెట్టలేరు తెలిసిచూడ. 36

వ. అది గావున — 37

ఉ. వారిధితీరమందు నొకవర్ణితమైన మహోపలంబు వి
స్తారముతోడ నున్నయది చక్కఁగ మీ రట కేఁగి యాదవుల్
దారుణ బాహుసత్త్వములు దప్పక యీ ముసలంబు నూరఁగాఁ
జారిన చూర్ణమంతయును జల్లుఁడు నీటఁ బడంగ సంగతిన్. 38

వ. అని యివ్విధంబునఁ గృష్ణుం డానతిచ్చిన యదువీరులమ్ము
సలంబుపట్టుకొని సముద్రతీరంబునం గలుగుమహోపలంబుమీఁద జూర్ణం
బుగాఁ దివిచి జలంబులం గలిపి తత్కీలితమగు లోహఖండంబును
సరకుసేయక సముద్రంబునం బడవేయ నది మత్స్యంబుఁ గ్రహించు
టయు, నామత్స్యంబును లుబ్ధకుండు జాలమార్గంబునఁ బట్టి తదు
దరగతంబైన లోహఖండంబును బాణాగ్రఫలంబుగా నొనరించుట
యును నిట్లు తత్కథావృత్తాంతం బెఱింగించిన పరీక్షిన్నరేంద్రునకు
శుకయోగీంద్రుఁ డిట్లనియె. 39

సీ. వినుము నృపాలక వివరించి చెప్పెదఁ
బూర్వమయినకథ పొలుపుమీఱ
పరమేశభుజగుప్త పాలితద్వారకా
నగరంబునకు వచ్చి నారదుండు
తద్దయుఁ గృష్ణసందర్శన కాంక్షియై
హర్షంబుతోఁ దద్గృహాంతరమున
కరిగిన వసుదేవుఁ డమ్మునీంద్రునిఁ జూచి
తఱితోడ నర్ఘ్యపాద్యముల నొసఁగి
యుచితహేమాసనంబున నునిచి బంధ
పుష్పములచేత మిక్కిలి పూజచేసి
చేర డగ్గఱి యామహాని సేమమడిగి
పలికె నాతఁడు నమ్రుఁడై భవ్యచరిత. 40

క. ఏనరుఁడై ననుగానీ
శ్రీనాథుని చరణయుగము సేవించిన య
మ్మానవునకు నమృతము వి
న్నాణంబుగ నేవిధంబునం గవియునొకో. 41

సీ. నీసమాగమ మది నిఖిలదేహములకు
మంగళార్థంబు నిర్మలచరిత్ర
తల్లిదండ్రులభంగి ధరణి భూతములకు
సుఖదుఃఖరూపమై సొంపుమీఱ

నచ్యుత స్థిరచిత్తులైన మీవంటి స
జ్జనుల రాకలు సుఖాశ్రమము లగును
పరువడి దేవతాభజనంబు చేసిన
హారిని దేవతల్ వదల రెపుడు
ఛాయమాఱ్కొని సత్కర్మసచివులైన
సజ్జనులు దీనులైనట్టి జనులయందు
భక్తి సేతురు గాన నీ భాగవతము
లైనధర్మంబు లడిగెద నానతిమ్ము.

క. ఏ ధర్మంబులు విని యమ
బాధలలోఁ బడక నరుఁడు పావనుఁడై లో
కాధారపదముఁ జెందునొ
యా ధర్మము లానతిమ్ము హర్షం బొదవన్. 43

క. శ్రీ రమణుఁ దొల్లి సుతుఁగాఁ
గోరితి భువిలోన ముక్తిగోచరమార్గం
బారూఢి నడుగ మఱచితి
దారుణసురమాయచేతఁ దత్తరపడుచున్. 44

క. ఏ రీతిని జిత్తవ్యథ
నా రక్షితమైన యాశ్రయంబగు నీ సం
సారచ్ఛేదక మెట్లగు
నారీతిని నానతిమ్ము హరికథ లనఘా. 45

వ. ఇట్లు వసుదేవకృతప్రశ్నుండై నారదుండు హరికథాసల్లాప సం
స్మారితుండై సంతసంబంది యి ట్లనియె. 46

సీ. నీవు చేసినప్రశ్న నిర్మల సుజ్ఞాన
జనకంబు సాత్త్వతర్షభ సమస్త
శాస్త్రవేదంబుల సారమ్ములౌ భాగ
వతధర్మముల నడిగితివి యనఘ

విశ్వపావనములై వినినఁ బఠించిన
నాదరించినఁ జిత్తమందు నిలుప
సద్ధర్మచయము విశ్వద్రోహినైనను
బావనుఁజేయు విభ్రాజమాన
పరమకళ్యాణుఁడై నట్టి పరమ పురుషుఁ
డాదిదేవుఁడు భగవంతుఁడైన విష్ణు
మనములోపలఁ బరితోష మినుమడింప
స్మరితుండయ్యె నీచేత సత్యవినుత. 47

వ. అది గావున విష్ణుభక్తి జనకంబై ముక్తిపదప్రాప్తికరం బగు నార్షభవిదేహ సంవాదంబు నాఁబరగు నొక్క పురాతనంబగు కథా వృత్తాంతం బెఱింగించెద నాకర్ణింపుము. 48

సీ. వినుము స్వాయంభవుండను మనువునకు
రమణ నుదయించెనట ప్రియవ్రతుఁ డనంగ

... ...
... ...
... ...
.. ..
... ...
... ...
... ...
... ...

తనయుఁడాతని కాగ్నీధ్రుఁడను సుతుండు
జాతుఁడయ్యెను భువన విఖ్యాతుఁడగుచు. 49

క. ఆగ్నీధ్రునకు న్నాభను
ప్రాజ్ఞుండగు సుతుఁడు పుట్టి బలిమిం ద్రిజగం
బాజ్ఞాసిద్ధిగ నేలుచు
సాజ్ఞామాత్రంబుచేసె సకలాహితులన్. 50

క. మఱియును నాభికి స
త్సుతుఁడయి ఋషభుఁడు పుట్టి సుందరహృదయు
స్థితిఁ విష్ణు భక్తుఁ డగుచును
జతురతతో నతఁడు తనుజశతముం బడసెన్. 51

వ. ఇట్లు గాంచిన ఋషభకుమార శతంబున కగ్రజుండైన భరతుం
డనుమహాత్ముండును నారాయణపరాయణుండై యిహలోకసుఖంబుఁ
బరిత్యజించి ఘోరతప మాచరించి జన్మత్రితయంబునం బరమపదంబు
నకుం జనియె నతనినామంబున భారతవర్షం బనియెడి నామంబు
జగంబునఁ బ్రసిద్ధంబయ్యె మఱియు నందు తొమ్మండ్రు కుమారకులు
బలపరాక్రమ తేజోరూపసంపన్నులై, నవఖండంబులకు నధీశ్వరు
లయిరి. మఱియు నెనుబదియొక్కండ్రు కుమారకులు కర్మతంత్రి
నిష్ఠులై విప్రత్వం బంగీకరించిరి. అందు శేషించినవారలు కవి,
హరి, యంతరిక్ష, ప్రబుద్ధ, పిప్పలాయన, ఆవిహోత్ర, ద్రవిళ,
సమస్త, కరభాజను లనంబరగిన సుతనవకంబు నూర్ధ్వరేతస్కులై
యాత్మ విద్యావిశారదులై సకలజగంబును బరమాత్మాధిష్ఠితంబు
గాఁ దెలియుచు ముక్తులై యవ్యాహతగమనులగుచు సురఁ సిద్ధ
సాధ్యగంధర్వ యక్షకిన్నర నాగలోకంబుల స్వేచ్ఛావిహారంబు
సేయుచు నొక్కనాఁడు :— 52

మ. త్రిజగన్నాథుని సద్గుణంబులొగి భక్తిన్ సన్నుతుల్ సేయుచున్
విజితాత్మేంద్రియులైన యట్టి మును లుర్వీభాగమధ్యంబునన్
దజనాభక్షితిపాలపుంగవుని యజ్ఞాంతంబున న్వచ్చినన్
యజమాన ర్త్విజులన్నెదుర్కొనిరి సూర్యాభీల తేజస్కులన్. 53

క. నారాయణరూపములగు
వారలఁ దోతెంచి భక్తివై భవసుగుణో
దారుండైన విదేహ
క్ష్మారమణుఁడు పూజచేసె సభలోన నృపా.

ఏ కా ద శ స్కం ధ ము

సీ. దివ్యకాంతుల చేతఁ దేజరిల్లెడు మిమ్ము
హరికి బార్షదుల నా నెఱుఁగుచుందు
విష్ణురూపంబుల వెలయు మూర్తులు లోక
పావనంబునకునై పరఁగుచుండు
క్షణభంగురములైన సకలదేహములందు
మానుషాకారంబు పూను టరుదు
ఆమానవాకృతియందు దుర్లభమగు
విష్ణు సద్భక్తులవీక్షణంబు
నట్లుగావున మిమ్ము నాత్యంతికస్వ
రూపమయినట్టి సేమంబు రూఢితోడ
నడుగవలసెను సంసారమందు సుజన
సంగతించుక చేపైనఁ జాలమేలు.

క. నారాయణుఁడు ప్రసన్నుని
కేరీతిని నిజశరీర మిచ్చును దయతో
నారీతి విష్ణుకథలను
తేరకొనఁగ నేఁడు నాకుఁ దెలుపుఁడు మీరల్.

వ. అని యిట్లు విదేహుం డడిగిన హరిచరణస్మరణామృత మత్తనిజస్వాంతులైన శాంతులైన నవమునుల సమాజంబునందు యను మహాత్ముండిట్లనియె.

సీ. ఉద్విగ్న బుద్ధిసంయుక్తుఁడయ్యు పదాత్మ
భావుఁడై నిత్యంబు బరగునట్టి
వానికి సంసారవార్ధిలో నెప్పుడు
నచ్యుతపాదయుగాబ్జసేవ
విశ్వంబు నాత్మయు వేఱుగా భావన
సేయ జయం బెల్లఁ జెఱచు మఱియు
నజ్ఞులయినవారి నాత్మవిజ్ఞానార్థ
మైహరి యేయే యుపాయములఁ జెప్పె

నప్రమాదములై నట్టి యూయుపాయ
ముల మనుష్యులందు తానొంది మురువుతోడ
బరగు బ్రహ్మాదిసన్నుతంబగుచు మీఁద
నుజ్జ్వలంబగు విష్ణుసాయుజ్యమునకు. 57

గీ. నయనములు మూసికొని చక్కనై నత్రోవ
బరువువెట్టుచు నటఁ దొట్రుపాటు లేక
చనెడి మనుజుని మాడ్కి నిశ్చలయథార్థ
భక్తిచేఁ బొందు సులభంబు పరమపదము. 58

క. పరువశఁ గాయవచో హ్యా
త్సరసేంద్రియ బుద్ధిభావ సంఘముచేతన్
నరుఁడేమిచేసె భక్తిని
హరి కిర్పణ సేయవలయు నాకర్మములన్. 59

సీ. ఈశాదిజేత యయినవానికి ద్వితీ
యాభినివేశాన నధికభయము
దోఁచినఁ దన్మాయతోడ సంకలితుఁడై
స్మృతివిపర్యయములఁ జెందుచుండు
నదిగాన గురుదేవతాత్ముఁడై బుధుఁడు శ్రీ
విభు నేకభక్తిసేవింపవలయు
స్వప్నమనోరథచ్ఛాయ నీశుఁడ విద్య
మానుఁడై తోఁచును మనమునందు

సర్వసంకల్పనాశకచలనహేతు
వైనదాని నరుఁడు కుదియంగఁ దిగిచి
సంతతధ్యాన మేప్రొద్దు జరపెనేని
కలుగు నతనికి ముక్తి విఖ్యాతముగను. 60

మ. అనయంబున్ హరిజన్మకర్మకథలన్ హర్షంబుతో వీనులన్
వినియుం బాడుచు నాడుచున్ వ్రతముతో విశ్వంబులో సంచరిం
పను లజ్జింపక లోకబాహ్యుఁడగుచున్ భావంబులో నవ్వుచున్
ఘనతత్పాదకృతానురాగుఁడగుచున్ గాంతారదేశంబులం
దునె వర్తించును వెఱ్ఱివానిక్రియఁ దుల్యోత్సాహసంపన్నుఁడై. 61

వ. మఱియు నాకాశంబును వాయువును నగ్నిసలిలంబులను ధరణిని తేజంబును దేశంబులను మహీరుహంబులను నదులను సముద్రంబులను నారాయణశరీరంబుగా విచారించి భేదంబుసేయని ప్రసన్నునికి భుజియించెడివానికి నొక్క కాలంబునం దతుష్టియు, క్షుధాపాయంబునున్నైన చందంబున భక్తియుఁ బరేశానుభవంబు నన్యత్ర విరక్తియుం గలుగు; నిట్లచ్యుతాంఘ్రిసేవాపరుండై భాగవతుండు సాక్షాత్కారంబునంద వసియించు నని వారి భక్తిప్రకారంబు చెప్పిన విని విదేహుం డిట్లనియె. 62

ఆ. వరుసతోడ భాగవతధర్మ మెద్ది చ
ర్చింప భాగవతుల చిహ్నలెవ్వి
అతఁడ యేమి పలుకు నాచరించు నెద్ది
చెలఁగి యెట్టికథలు చెప్పవలయు. 63

వ. ఇట్లు విదేహుం డడిగిన నందు హరియను మహాత్ముం డిట్లనియె. 64

సీ. సర్వభూతములందు సర్వేశుభావంబు
సర్వేశునందును సర్వభూత
భావంబునొనరించుఁ బరమ భాగవతుండు
ఉత్తమోత్తముఁడన నుర్వి వెలయు
పరమేశ తదధీన బాలిశరిపులందు
ప్రేమమైత్రియు గృపాపేక్ష లొనఁగు
నతఁడు మధ్యముఁడగు నర్చావతార స
ద్భక్తి సంయుక్తుండు ప్రాకృతుండు

ఏనరుండైన నర్థంబు లింద్రియముల
చేత గ్రహించియును సర్వజాతులందుఁ
గ్రమము దప్పక యొక్కమై సమముగాను
యోగమును జూచు నాతఁడు భాగవతుఁడు. 65

సీ. అనయంబు దేహేంద్రి యప్రాణహృద్బుద్ధు
లకు నేవి గాలంబు ప్రకటమగుచు
సారిది జన్మాప్యయక్షుద్భయతర్షాది
బహుళసంసార సంభవములైన
యట్టి ధర్మములచే నవిముహ్యమానుఁడై
కర్మకామంబుల కాశ్రయంబు
గాక జన్మాదికకర్మ వర్ణాశ్రమ
జాతివర్గంబులచేతఁ జెడక
స్వపరవిత్తాత్మభేదంబు సలుప కఖిల
భూతములయందు సమమైన బుద్ధి కలిగి
పరమపురుషుని పాదాబ్జభక్తిఁ దనరు
పరమపుణ్యుఁడు వాఁడువో భాగవతుఁడు. 66

వ. మఱియు సన్న్యస్త సకల కర్మారంభుండై యఖిలజీవవత్సలుండైన పరమేశ్వరభక్తుండు బాలభాస్కరుండు కిరణరేణు చయంబుచే లోకత్రయంబును బావనంబు సేయుచందంబున నతండు నిజపాద జనిత రజఃపుంజంబులచేత జగంబు పవిత్రంబు సేయుచు సురాసుర మృగ్యంబైన భగవత్పాదారవిందంబుల భక్తివలన లవమాత్రంబును జలింపక చంద్రోదయంబున భాస్కరజనిత తాపనివారణం బగుచందంబున భగవత్పాదాంగుళి నఖమణి చంద్రికా నిరస్తహృదయతాపుండై యాత్మీయభక్తికతన వాసుదేవాంఘ్రి సరోరుహంబు గలుగునతండు భాగవత ప్రధానుండని యెఱింగించిన విని విదేహుం డిట్లనియె. 67

ఏకాదశస్కంధము

—హరిభట్టారకుఁడు.

క. మాయయనఁగ నాది నొప్పిన
మాయయెడఁ బొందెను సత్త్వరజస్తమోగుణ
మాయను విమతింపఁగ. హరి
మాయుతమార్గస్థితి మోక్షమార్గం బగునన్. 68

క. వినుము సంసారతాపనివృత్తి
...
...
...నొందిన తెలియుఁ బరమేశు॥ 69

వ. అనిన విని యంతరిక్షుండి ట్లనియె. 70

సీ. భవ్యనిష్ఠగా పరబ్రహ్మాంశ నందను
దనకు విష్వ్యాయు జనకు...
ప్రాణంబు దోఁచెను సర్వేశుఁ డేపారఁగ
చేతను జగము విఖ్యాతముగను
నిర్మించి యటుమీఁద నిశ్చిత్తుఁడై యుండి
విహరించు నదియు శ్రీవిష్ణుమాయ
ఇంద్రియార్థభ్రమం బిదియు జాగ్రదవస్థ
మానసభ్రమము దుర్మదుఁ డెప్పుడు
స్వప్నజావస్థ మఱియుఁ దద్వాసనలకు
సాధకంబగు బీజంబు సుషుప్త్యవస్థ
పరుసఁ బరమేశు తోడ సన్న్యాసము సేయు
నదియె పరికింప నాల్గవదగు నవస్థ॥ 71

వ మఱియు స్వప్నమందు గ్రాహ్యగ్రాహక గ్రాహిత్వ భేదంబులచే మహా:షు విధంబులై శో:యు చందంబున జ్ఞానంబును మాయామయసమాప్తింబై త్రివిధంబై ఉద్భవించు మనోరథంబు స్వప్నావస్థయందణంగిన క్రియ త్రివిధం బగు మాయయు నాత్మయందె లీనంబగు; పరమేశ్వరుండు మొదలను పృథివ్యాదిమహాభూతమయంబైన సృష్టి సృజించి పంచభూతములచేతం బ్రవేశించి యాత్మ యేకాదశేంద్రియంబులచే భేదంబు పుట్టించుచు గుణంబులచేత గుణంబుల సంగీకరించుచు నాత్మప్రద్యోతిత గుణంబుల చేతను గుణానుభవంబు సేయుచున్నవాఁడై యీసృష్టిని నాత్మీయంబుగా విచారించుచు దేహకర్మమూలంబులగు నైమిత్తిక కర్మంబుల నాచరించుచు దిత్త్వలం బంగీకరించి మోక్షైక పరుండై వర్తించు; పెక్కువిధంబులం బొందిన యీదేహ కర్మఫలంబుల నంగీకరించుచు, భూత సంప్లవపర్యంతము పరవశుండై జన్మంబులఁ బొందుచుండు, నంత ధాతూప్లవం బాసన్నంబైన ద్రవ్యగుణ స్వరూపంబగు జగంబును. అనాదినిధనంబగు కాలంబును, ప్రకృతింబొందుచు నటమీఁద శతవర్షంబులు వర్షంబులేమియు నంత సూర్యుండు నిజ తేజంబుచే సకల లోకంబులు దహించుచుండును. నాతాళ లోకంబు మొదల సంకర్షణ ముఖాజనిత జ్వాలాముఖంబై వాయుసహాయంబై దిక్కులయందును వర్తిల్ల నంత సంవర్తక మేఘంబులు నూఱుసంవత్సరములు ధారావర్షంబులు కురియు నంత విరాడ్రూపంబగు; నంత నై రాజపురుషుండు నిరింధనంబగు వహ్ని చందంబున నవ్యక్తంబుఁ బ్రవేశించు నంతభూమి వాయుహృతగంధంబై జలరూపంబు బొల్చు; నాజలంబు హృతరసంబై తేజోరూపంబునొందు; నాతేజంబు తమోవినిహత సారంబై వాయువందణంగు; నా వాయువు హృతస్పర్శగలదై యాకాశంబునందు సంక్రమించు; నా యాకాశంబును వితతశబ్దగుణంబు గలదై యాత్మయందణఁగు; నంత నింద్రియంబులు

మనంబును బుద్ధియు వికారగుణంబులతోడ నహంకారంబునందు ప్రవేశించు;
నా యహంకారంబును స్వగుణయుక్తమై పరమాత్మం జేరు; నిట్లు త్రివర్ణా
త్మంబైన మాయారూపంబు మాహాత్మ్యంబిది యని చెప్పిన విని నృపా
లకుం డిట్లనియె 72

ఆ॥ జ్ఞానహీనులైన నరుల చేదరియింప
నాసి పరాయణత నిరాత్మ మెట్లు
నాటి వారు పదము దాటంగ జనుగుండు
నట్టి కథలు నాకు నానతింపు. 73

వ. అనిన సంయమి బ్రాహ్మణుం డిట్లనియె। 74

క. నిరుపమ నిరతిశయ విచారము
కోరకను ఘనమైన సుఖమ్ము కోరకను నర్మ
కోరంబు చేయు నరునకు
నొప్పసిగవ్వ చుండు నాక విపరీతమ్ముల్. 75

ఆ. నిరుదినము దుఃఖకర మా
యున పిత్రుగృహాప్త పుత్ర హితపశువులచే
వసు దేహ సంతసం బొంద
గా వును గాన సకలుఁ దింగుచుండును వృథమై। 76

చ॥ అతిశయ తుల్యనాశముల కాశ్రయమైన జగంబు నూగి దా
సతతము నశ్వరం బని విచారము సేయుడు విష్ణు భక్తి సం
పదలను విజ్ఞపింగుచు ప్రసన్నతఁ బొందినయట్టి సద్గురున్
ప్రతిదివసంబు తీవ్రమగు భక్తిని సేవ యొనర్ప మేలగున్॥ 77

చ॥ మొదలను సాధుసంగమము ముక్తిద విష్ణు కథానురాగమున్
హృదయమునందు భూతదయ హీనవిసర్జన మాత్మ శౌచమున్
పదపడి బ్రహ్మచర్యమును ద్వంద్వసమత్వము వేదశ్రోవలన్

బహువిధకుంట చూడఁ దనె భాగవతోజ్జ్వల ధర్మపద్ధతుల్ ॥ 78

సీ॥ ఈరీతిఁ బూనుక హేతులందు నెయ్యముల్
సేయుచు హరికథల్ సెప్పికొనుచు
పులకాంకురంబులఁ బొదలి బాష్పాంబుపూర్ణుఁడై
యొకవేళ సంతోషమున నగుచు
నొకవేళ భాషించు నొకవేళ నాట్యంబు
సలుపుచు రథిక మన్త్రములగుచు
నొకవేళఁ బరమాత్మ నూహించు నాత్మలో
నొకవేళఁ జూపోవు సకలంబు జగము
నిర్విఘ్నముగను వర్తించు ధన్యమతుల
చేత దాటింపవచ్చు నీశ్వరుమాయ
నన్యమతులవర్తించు శక్తివారలు
యెట్లు దాటంగనోపు నుర్వీశ్వరేశ ॥ 79

వ. అనిన విని నరపాలపుంగవుండు వారల కిట్లనియె. పరమభాగవతోత్తమా! సకల లోకపాలకుండగు నారాయణుఁ డాత్మీయాంశంబు గల పరమాత్మస్వరూప నిష్ఠ వినవలయు నాకుఁ దెలుపుఁడని పలికిన నందుఁ బిప్పలాయనుం డిట్లనియె ॥ 80

క. సురసంఘములకు సన్ముని
వరులకు హృదయంబులో నివాసుండగు నా
పరమాత్మ నిష్ఠ చెప్పెద
నరనాథ నాలింపవయ్య సౌభాగ్యనిధీ ॥ 81

వ. మఱియు సకలలోకస్థిత్యుద్భవ లయ కారణంబై స్వప్న జాగ్రత్సుషుప్త్యవస్థల యందుఁగలుగు చున్న దేహేంద్రియ ప్రాణంబు లెవ్వని చేత సంజీవితంబు లగు నదియ పరంబు జ్వాలలు దిమగ నగ్ని

దండింగఁ బ్రవేశింపని నిత్యసింద్రియంబు లాత్మయందుఁ బ్రవేశింపవు. శ్రుతులు బోధక సిద్ధింబగుటం జేసి యథార్థకముఁ జెప్పెను. మొదలను సత్త్వరజస్తమోగుణంబులను మహదహంకారరూపంబుగాఁ జెప్పెదరు. మఱియు జ్ఞానక్రియార్థఫలరూపంబు గల దాంబవసి జీవంబుగాఁ జెప్పెదరు. ఇది సదసద్రూపంబునఁ బర్యవసించు. దీనికి వేఱైనది పరమాత్మగా నెఱింగి బ్రహ్మజ్ఞులు సన్నుతింతురు. ఇట్టి పరమాత్మ జీవుఁడగు నాశ్రితంబై వృద్ధిక్షయంబులఁ బొందక యుపలబ్ధిమాత్రమై యుండు నిత్యకాలావయవంబు జీవంబుల బాసి తత్స్వరూపంబున వేఱై వర్తించు. మఱియు నయ్యాత్మ స్వప్రకాశంబగు సాకారంబు సృష్టింపఁ దలఁచి మానసంబునఁ బాసి స్వప్రకాశంబై వర్తించు నిర్మలదృష్టిఁ గలవానికి సూర్యప్రకాశంబు వలెఁ జూపట్టు జ్ఞానసంతోషంబున హరిభక్తి చేత గుణకర్మఫలింపులైన కర్మదోషంబులం బరిత్యజించి భగవత్పదంబు చేరునని చెప్పిన రాజిట్లనియె. 82

క. పురుషుం డేకర్మము లా
చరించునో వానిచేత సత్కృతుఁడై శ్రీ
హరిపాదము లెటు చేరును
పరితాపంబులఁ బాసి సంతతాత్మారామునన్ ॥ 83

వ. అనిన విని యావిర్హోత్రుం డిట్లనియె॥ 84

సీ. కర్మంబ కర్మవికర్మంబులును వేద
వాదంబు లౌకిక వర్తితంబు
గానసంఘములు సర్వేశురూపము గాన
మొనసి విద్వాంసులు మోహమందు
రట్టి వేదంబు కర్మాచారమునె చెప్పఁ
జతురత కర్మమోక్షంబు కొఱకు

విష్ణుమూలంబుగా వేదోక్తకర్మంబు
లాచరింపక ఫలంబందు వాంఛ
సేయు వారలు వివిధ జన్మాయుతములఁ
బొందు చుందురు మోక్షంబు నొందఁగోరు
వాండ్రు తంత్రోక్త మార్గాన వనజనాభు
పూజ సేయంగ వలయు సమ్మోదమున గోష్ఠి ॥ 85

వ. ఆపూజా ప్రకారం బెట్టి దనిన. 86

సీ. శుద్ధాత్ముఁడై దేహశోధనం బాచరించి
శ్రీనాథ సన్ముఖాసీనుఁ డగుచు
పూజాది చిహ్నంబు పూతంబుగాఁ జేసి
సకలలబ్ధోపచారములు చేర్చి
నభినవద్రవ్య శుభమహత్త్వలింగంబు
సంప్రోక్షణముఁ జేసి చక్రధరున
కాసనంబును నర్ఘ్యమాచమనీయంబు
పాద్యంబు భక్తి సమర్పణఁ జేసి
పుష్పగంధాక్షతల చేతఁ బూజసేసి
భక్తియోడంత దీపధూపంబు లొసఁగి
బహువిధాన్నంబు లారగింపంగఁ జేసి
గరిమ జేయంగవలె నమస్కారములను ॥ 88

క. ఈరీతిని బరమాత్మను
శ్రీరమణుని భక్తిఁ బూజ సేయుచు నతిసన్
సిరాగ్యవ్రాత్యనిధులం ?
దారయు రక్షించు నతఁడు హరిఁజేరు న్నృపా ॥

వ. అని పలికిన విదేహుం డిట్లనియె ॥ 89

ఈశ్వరుండు విష్ణుదేవుడు కర్మంబు
లాచరించె నాకు నావ లింగు
ద్రౌపది యున్నవిధము సూక్తులు విని నాకు
చిత్త మంతకంత చెంగలించె

క. అని పలికిన నందు ద్రవిడముని శిష్యునకు. 90
భూరేణు వెన్నవచ్చును
నే రీతినైన ద్రిభువనేశ్వరు గుణముల
(ధీశతమౌ) నెఱుంగుదు మను
వారలు నో బాల బుద్ధివారు సత్రా ॥ 97

ఆత్మసృష్టంబులైన యంధకమైనపంచ
భూతసంఘంబుచే బురము లొనర్చి
యీపురంబులందు నిజాంశంబుచే జొచ్చి
నారాయణాభిధానంబుఁ గలుగ
నట్టి సన్మూర్తి నను నాదిదేవుఁడు వాని
నీ దేహ మాత్రశయం బిడగను
తె మనుజేశ్వరులకు దశేంద్రియముల చేత
నీ దేహధారుల నింద్రియములు
పాలితములయ్యె మఱియు భూభాగమునను
జగము రక్షింప సృష్టింప నిపుణుఁ జేయు
నాలి సుజ్ఞానిష్ఠుఁడై రాజసంబు మోఱిపి
దవిజగాంబులు మెచ్చ వర్తించు నతఁడు ॥
రాజసంబున బ్రహ్మయై రమణ మొఱసి
సత్వ గుణమున విష్ణుఁడై జగము నిలిపి

త్రిమాసంబున నుగ్రమైన తపముఁ బరఁగ
ప్రియముతోఁ జేసి యోగ్యుని గురుని సంప్రాప్తుఁ డగునట్టి ॥ 93

క. అట్టి నారాయణు చరిత్రంబుఁ జెప్పెద నాకర్ణింపుము. 94

సీ. ధర్మరాజటుఁ గాంచె దక్షుని సుతయందు
నారాయణాఖ్య ధ్యానంబు గలుగు
శాంతమైన మునిశ్రేష్ఠు నాతఁ డానరించె
నైష్కర్మ్యమగు లక్షణంబు మీఱ
సత్తుల సుజ్ఞానిష్ఠ యుతులు సన్మునివంద్యుఁ
డగు మునీశ్వరుఁ డమరవిభుఁడు
శంకించి శంకించి యిన్నాళ్లు బెగ్గిలి
యితఁడు మత్పదవిఁ గొనఁ దలంచె
ననుచు మదనుని రప్పించి యమరలోక
కామినులఁ గూర్చి నాడి వేగంబు గాఁడ
నిమ్మహాత్ముని సామర్థ్య మెఱుఁగలేక
రమణఁ బనిచెను బదరికాశ్రమమునకును. 95

వ. ఇట్లప్పుడు [illegible] సమేతుండైన మదనుండు నిజబలంబులఁ గూడి
నారాయణాశ్రమంబుఁ బ్రవేశించె నంత ॥ 96

చ. వనమునఁ గల్గు భూజములు వన్నెలు [illegible] పుష్పసహిత [illegible]
[illegible] మనోహరంబుగా
[illegible] కోకిల కలారవ [illegible]
[illegible] గామినీ సహితుఁడై మదనుండు చరించె నంతటన్ ॥ 97

క. మరుఁడాయత సంతసమున
సురకాంతల [illegible] బనిచి [illegible]

క్రోధములను భేదపఱచెను
చిరముగ నావహా హృదయదేశం బధిపా ॥ 98

క. జలచర కేతన మాయలు
దలకక హృదయంబులోనఁ దాల్చినముని తా
బలభిన్మానసు బుషి దాఁ
దెలిసి కనుంగొనియె నచటి దేవాంగనలన్ 99

వ. అంతట నారాయణమునీంద్రుఁడు నిజకాలవసంతాగమము గ్రహించి మనంబున విరంబుఁదప్పక కాంతాజనసహాయుండైన మదను నాలోకించి యిట్లనియె. 100

క. వెఱపకుము మత్స్యకేతన
సురకాంతా జనములార సొంపున నిచటన్
వరమొప్పఁ గ్రీడ సల్పుఁడు
పురుహూతుని యాజ్ఞచేసి పూజితు లగుచున్ ॥ 101

వ. అని నారాయణమునివరుం డొసఁగిచ్చిన యాజ్ఞానమిత కంధరులై సురకాంతలు నిట్లనిరి. దేవా! పరమపదంబు గోరెడు సద్యోగనిష్ఠాన ధరతులై నిశ్చలంబున పుత్రదారాప్త గృహ సమృద్ధంబుల నుండక సక్తి వర్జించి పరమపద నివాసంబు గోరెడు తపం బొనరించు పరమ పుణ్యులకు సురకృతంబులైన విఘ్నంబులు ప్రాప్తం బగుఁ గాని బర్హిస్సు లందు సుభాగంబులైన బలులం బెట్టెడి కర్మనిష్ఠులకుఁ దత్కృతాంతరాయంబులు చెందవు. క్షుధయు, తృష్ణయుఁ ద్రికాలగుణంబులును పంచ మహాభూతంబులును జిహ్వామోహాన వికారంబు లగుటయేకాక మహాసముద్రములును పరమయోగి మనోవికారగుణంబులగు మదమ్మును దరియింపలేక క్రోధవశులై తపంబును దిగనాడి గోష్పదోదకంబు నందె మునుఁగుదురు. మునిపుంగవా! నీ తపోమహత్త్వం బవుగణ్యంబు ...

గుణంబులు సన్నుతింప బ్రహ్మరుద్రాదులుగాని మదీయ వాచాగోచరంబు
గాదు. మూఁకలని యపరాధంబులు సహింపవలయునని దండప్రణామ
పూర్వకంబుగా సన్నుతించి సమ్ముఖంబున నిలిచి యున్న సమయంబున: 102

క. ఆ మునివరుఁడు సృజించెను
కామినులను నూరుకోట్ల ఘనభూషణులన్
ఆ మానినులను జూచిరి
వేమఱు సురలోకసతులు విస్మయ మొందన్. 103

వ. ఇట్లు నారాయణమునీంద్రుఁడు నిజశరీరంబు వలనఁ గాంతల
సృజించి యంత ॥ 104

గీ. వీరిలోన నొక్క నారీశిరోమణిఁ
బోడుపుమీఱ గొంపోక పొందఁబట్టుచు
సారిది వ్రమ్ములైన సురలోక కాంతల
కానతిచ్చె మునివరాగ్రవరుఁడు. 105

వ. అని మునీశ్వరుఁ డివ్విధంబున నానతిచ్చిన దేవతలా సరిత
సతులందు మిక్కిలి వర్ణితంబగు నూర్వశిం గొని దివంబునకేగి యాకథ
గోత్రభేదను పెద్ద కొల్వునఁ దగ విన్నవింప నెత్తి మునుగోప సింద్రుఁడు
బెగ్గిలెన్ ॥ 106

క. ఈ నారాయణ చరితం
బేనరుఁడుఁ పఠించు నాతఁ డిహలోకమునన్
మానిని సంసత్సహితుం
డై పరహరి పదముఁ జేరు నటమీఁదఁ దగన్ ॥ 107

సీ. పరమహంసుగ స్వరూపంబున ఋషభుఁడు
కాత్మయోగముఁ జెప్పె నట మ్యతెండు
ధారుణిలో జగద్భారావతరణంబు

కొంటకు మత్స్యాకృతిఁ గొనిపొంది
సోమకాసురుఁ జంపి సొరిది వేదము లీయ
శ్రీన విక్రమంబున గిలుకొల్పి
మందిరధరాహార్యై యుటరాత్రి చరియింప
యువకరాశి వలన నుర్వియెత్తి
బలభ మధ్వరంబుఁ జేసెడి సమయమునం
కూర్మరూపంబు వహించి దాల్చి కశ్యపు
వామనరూపిఁ జక్రి మొఱపెట్ట మత్తిల నముఁ
గాంచి హేమంబు దివిజసంఘుంబు పొగడ. 108

చ. సహోదరులు యమునినాథుని బట్టి వధించి దర్పితా
సురహృత్తి దేవకామినుల సుందరులను విరాజమానలన్
జెర్వ విడిపించి గాఢమగు చీకటిఁ డాగిన గోత్రగోత్రమున్
బమునఁ దెచ్చి నాకమున బట్టము గట్టెను సంతసంబునన్. 109

క. ఈడాడ దనుజ లోపుచు
వేషమున దొన్నవడుగు వేషమున్ దొరకన్
శిక్షించుచు లక్ష్మీశుఁడు
మూడడుగుల నడిగి ముదముగ ఘనుఁడే. 110

క. అత్యున్నతపరముగ భార్గవుఁ
డత్యున్నతులు హైహయ ఘనుల రాజన్యసముద్రా
ముదోర్గణ వీరాళి రాజులఁ
జెన్నుగ నిరువదియొక్కమారు ఘనత నణచెన్. 111

చ॥ దశరథనందనుండగుచు దర్పితుఁడౌ ఘన యాతుధానులన్
శిశిరకరాలికై ద్రుహిణ నీరధి దాటి సమస్తము గూల్చ

శిశువుఁ బలరాముఁ గూడ్కొని యటు దేవగణంబులు సన్నుతింపఁగా
దశదిశను వ్యాపించెను ప్రతాపము తోడుత సానుజాతుఁడై । 112

క. విదితాయువ్రుల నధింపను
సదయుండై దివిజ నరుల సంరక్షింపన్
ఉదయింపఁ గలఁడు కృష్ణుఁడు
యదుకులమున కృష్ణరాముఁ డనియెడి పేరన్ ॥ 113

గీ. సరిసాటి బుద్ధరూపమై కర్మయోగ
మునఁ బ్రవర్తించు వారల మోహపఱచు
కలియుగాంతంబు నందును కల్కి యగుచు
సకల శూద్రక్షితీశులఁ జంపఁగలఁడు. 114

వ. అని యిట్లుధంబున ననంతంబులైన భగవజ్జన్మ కర్మంబులఁ
జెప్పిన విని విదేహనరపాలకుఁ డిట్లనియె. 115

క. హరిపాద యుగళసేవా
పరతంత్రులు గాక మనసు పరమార్థములన్
జరియింపఁ జేయుచుండెడి
నరులకు గతి యేది మౌనినాథమునీంద్రా ॥ 116

వ. అని పలికిన నందు చమసుం డిట్లనియె ॥ 117

క. శ్రీరమణీశుని ముఖబా
హూరు పదాబ్జముల వలన నుద్భవమయ్యెన్
ధారుణి నాశ్రమములతో
సారెపడన్ భూసురాది జాతులు నవనిన్ ॥ 118

క. వినుములం చెప్పెద శ్రీ
మానినిపతి పాదసేవ మఱుగక తిరిగి

యీనరుఁడు నరకరూపము
లోన వడున్ గూలుఁహీనలోకస్థితుఁడై ॥ 119

చ. కలియుగమందు శూద్రులును గామినులున్ హరిపాదభక్తి సం
కలితులు గాన వారు హతకల్మషు లెచ్చటనైన భూసురా
దులు ఘనడంబు సేయుచును దుర్మదులై కమలాధినాథభ
క్తుల దర్శించి నవ్వుదురు దూరమునన్ ఘనకర్మ సంగులై ॥ 120

క. సుతతులుఁ బురుషులు దఱచై
సదనంబులయందుఁ గ్రీడసల్పుచు నటన
మ్మదమునఁ బశుసంఘము జం
పుదు రవిధానంబు తోడ భూసురు లనఘా ॥ 121

క. సిరిచేతఁ గులముచేతను
సరసంబగు విద్యచేత జాగముచే దు
ష్పురులు మదంబున గానక
హరిభక్తుల నవ్వుచుందు రతిగర్వమునన్ ॥ 122

సీ. ఆకసంబునుబోలె నఖిలజీవులయందు
పూర్ణుఁడైన పరమపురుషు కథలు
వినక కోర్కులందు వితతప్రవృత్తులై
ఖలులు చనుదు రంత్యగతుల కడకు

క. ఘనధర్మైక ఫలంబగు
ధనమును జ్ఞానంబు పుత్రదారాప్తులచే
తను బూర్ణమైన గృహమం
దును నిలుచుచు నెఱుగ రాత్మ దుర్మృత్యువులన్ ॥ 123

సీ. బహువిధానములచేఁ బ్రారంభితంబగు
శాస్త్రీయమైన పశ్వాదిహింస

నరుస ప్రౌఢమతిఁ బ్రత్యవాయకరంబుగా
దదికర్మమార్గ మర్యాద జూడ
శాస్త్రంబు వర్జించి సద్విధానము లేక
దుర్జనుల్ పశువులఁ దునుముచుందు
రాఖలుల్ పరమేశు నందు రోషించుచు
దుర్గతిఁ జెందుచుందురు నృపాల
పొలుపుగ ముక్తిమార్గంబుఁ బొందలేక
జ్ఞానహీనతఁ బొంది యజ్ఞాన మొదవి
యాత్మఘాతకులైన దుష్టాత్మకులను
కాలమృత్యువు సమయించుఁ గరుణ లేక ॥ 124

శా॥ అప్రత్యక్షము విముక్తమార్గమని విద్యాగర్వసంపన్నులై
విప్రుల్ గొందఱు దారపుత్త్ర సమితిన్ వీక్షించి విత్తార్థులై
యప్రామాణ్య పదంబున న్దిరుగుచున్ యజ్ఞానసుప్రోల్లస
త్సుప్రాజ్ఞాగహితాత్ములై నిలుతు రస్తోకాగతిన్ మాధవా॥ 125

సీ॥ కామాసక్తులై మోహముఁ గానక వరకించు
కామిని కుచనేత్రకచము లందు
కరశాఖామూల వక్త్రాబ్జపాదాధర
ప్రకటకుంతలతనుప్రభల యందు
గండద్వయాధార ఘననితంబము లందు
వర్ణితోరుద్వయవర్ణ మందు
భూషణాంబరరమ్యభాషణంబుల యందు
తీవ్రులఁ బచరించు చూపు లందు
మమత సేయుచు హరిభక్తి మఱచి కాల
మనుదినంబును గడుపు చున్నట్టి నరులు

బహువిధాంతర ఘనపాశ బద్ధులగుచు
ఘోరనరకములలోనఁ గూలువారు ॥ 126

క. సుతులందు గృహములందును
సతులందును మమతఁ జేసి సర్వేశునం
దతిదిసము విముఖు లగు దు
ర్మతులకు నరకంబుఁ గలుగు మానవనాథా ! 127

వ. అని మునివరుం డానతిచ్చిన విదేహుం డిట్లనియె॥ 128

సీ. ఏ యుగంబునందు యేరీతి వర్తించు
నెట్టిరూపు వాఁడు నేవిధాన
మున నుతింపఁ బడును మసి దేవగణముచే
విష్ణుఁ డవ్యయుండు విశ్వవిభుఁడు. 129

క. నానాకారంబులలో
దానవులను సంహరింప ధర్మస్థితిలో
శ్రీనాథుఁ డుద్భవించును
మానితముగ ప్రతియుగమున మహనీయుండై ॥ 130

వ. మఱియు నప్పురాణపురుషుండు కృతయుగంబు నందు శుక్ల వర్ణుండై చతుర్బాహుండై జటావల్కల కృష్ణాజినోపవీత జపమాలా దండకమండలధరుండై నిర్వైరులై శాంతులై తపోధ్యాననిష్ఠులై తద్యుగ సంభవులైన మనుష్యులచే హంసయు సువర్ణుండును నమలుండును ఈశ్వరుండును పురుషుండును పరమాత్ముండును ననంబరగు దివ్యనామంబుల చేత సన్నుతింపంబడు; త్రేతాయుగంబునందు రక్తవర్ణుండై బాహు చతుష్క విరాజమానుండై మేఖలాత్రయ సహితుండై హిరణ్యకేశుండై స్రుక్స్రువాద్యుపలక్షణుండై విష్ణువు యజ్ఞపురుషుండును, పృశ్నిగర్భుండును సర్వదేవమయుండును, వృషాకపియు, జయంతుండును,

నునుగాయుండు నని బ్రహ్మాదులచేత వినుతి సేయంబడును; ద్వాపర సంభవుండై పరమేశ్వరుండు శ్యామల దేహుండును పీతాంబరధరుండును బాహుద్వయోపశోభితుండును దివ్యనిజాయుధధరుండును శ్రీవత్స కౌస్తుభ వనమాలా విరాజమానుండును మహారాజోపలక్షణుండును నై వాసుదేవ సంకర్షణానిరుద్ధ ప్రద్యుమ్న నారాయణ మహాపురుష విశ్వేశ్వర విశ్వరూప సర్వభూతాత్మ కాదినామంబుల వెలయుచు నరపాల పుంగవుల చేత సన్నుతింపఁబడు. కలియుగంబందు కృష్ణవర్ణుండై పీతాంబరధరుండై దివ్యనిజాయుధ శ్రీవత్స కౌస్తుభ వనమాలా కిరీట ధరుండై హరి- రామ- నారాయణ- నృసింహ- కంసారి- నలినోదర నామంబుల వెలయుచు భక్తరక్షకుండగు పుండరీకాక్షుండు బ్రహ్మ మునీంద్రులచే యజ్ఞ సంకీర్తనల చే వినుతి సేయంబడు నని చెప్పి మఱియు నిట్లనియె॥ 13

క. హరి కమలాసన చింత్యము
పరిభవహరణంబు భక్తపాపఘ్నము సు
స్థిరపద సంధాయక మగు
హరిపాద జలంబుఁ దలఁతు ననురాగమునన్ ॥

సకల దేవ బృంద సంప్రార్థితంబైన
రాజ్యలక్ష్మి విడిచి రమణి కోర్కె
కై మృగంబు వెంట నడవిలోఁ దిరుగాడు
నట్టి మూర్తిఁ దలఁతు నాత్మలోన ॥

క. ఈరీతిని ప్రతియుగమున
నారాయణుఁ డవతరించి నరముఖ్యుల చే
శౌరిన్నృసింహుఁడు హరి కం
సారియన వినుతింపఁబడుఁ బ్రసన్నత శ్రీడన్ ॥

ఏకాదశస్కంధము

హ భట్టారకుఁడు —

క. నలినాక్షుని కీర్తనమునఁ
గలుగును మోక్షం బటంచు ఘనులైన మునుల్
కలియుగమున వినుతింతురు
కలదే మఱి లాభ మింతకన్న నృపాలా. 135

క. వినుతింపఁ గృతయుగాదుల
ఘనులగు నరవరులు కలియుగంబున దఱచై
జననంబుఁ గోరుచుందురు
వనజాక్షుని లోకమందు వసియించుటకై. 136

సీ. ద్రవిడదేశంబునఁ దామ్రపర్ణి నది
కావేరి యను పేరఁ గలుగు పుణ్య
దివ్యవాహినియుఁ దోతెంచి మహానది
ప్రవహించుఁ దజ్జలపాన మెవ్వ
రొనరింతు రాజను లుర్వీశ పితృదేవ
మునిఋణంబులవలన ముక్తు లగుదు
రచట దీపంబు నిత్యంబు సేయుచు విష్ణు
పాదాబ్జముల భ బరగువారి
నఖిలలోకేశుఁడైన శ్రీహరి పరేశుఁ
డాదిశూన్యుండు శ్రీనాథుఁ డవ్యయుండు
నిఖిలజీవాంతరంబుల నిలుచువాఁడు
చెడని యాత్మీయపదమునఁ జేర్చు మిగుల. 137

వ. అని యివ్విధంబున ఋషభకుమారులైన భగవత్ప్రతిబింబంబులైన
యోగివరులు విదేహసరపాలకునకు నవ్యయపద ప్రాప్తికరంబులైన
భాగవత ధర్మంబుల నుపదేశించి తత్పూజితులై యంతర్ధానంబు

నొందిన విస్మయంబంది యమ్మిథిలేశ్వరుండు కర్మానుష్ఠానంబు సమాప్తించి జ్ఞానయోగం బవలంబించి తన్మూలంబునఁ బరమపదంబునకుం జనియె; నీయుపాఖ్యానంబుఁ బఠించిన వినిన నరులు హతకిల్బిషులై విష్ణులోకనివాసు లగుదు రని నారదుండు వసుదేవున కీవృత్తాంతం బెఱింగించి మఱియు నిట్లనియె. 138

క. భగవద్భక్తికి సాధన
మగు నీ ధర్మముల వినియు హతకలుషుఁడవై
సుగతికిఁ జనియెద వీవు
జగములు వినుతింప విగతసంగుఁడ వగుచున్. 139

క. నీకీర్తులు నిర్మలమై
లోకంబులఁ బూర్ణమయ్యె లోకోత్తర యీ
శ్రీకాంతుఁ డుద్భవించెను
మీకుం దనుజాతుఁ డగుచు మేదినిలోనన్. 140

క. శ్రీహరిపైఁ దనుజాత
స్నేహం బొనరించి వర్ణనీయం బగుమీ
దేహములు శుద్ధిఁ బొందెను
నాహారాలింగనోజ్జ్వలాలాపములన్. 141

క. పగఁగొని శిశుపాలాదులు
భగవంతుని నతివిలాస భావస్మరణం
బొగిఁజేయుచు ననుదినమును
సుగతికిఁ జని రెచట నిట్టిచోద్యము గలదే. 142

క. ఎడపక రిపుల వధింపను
బుడమిని నవతీర్ణుఁడైన పురుషోత్తముపైఁ
గొడు కని యెడి మోహం బది
విడువుము వసుదేవ సర్వవిద్యార్థజ్ఞా. 143

గీ. భూమిపతులఁ జంపి భూభారమొగి మాన్పఁ
బంచి సుజనరక్షణంబుకొఱకు
నవతరించి కృష్ణుఁ డమరులు వొగడంగ
నిలిపెఁ గీర్తి దిశల నెమ్మితోడ. 144

వ. ఇట్లా నారదుండు భగవద్భక్తికరంబులగు జయంతోపాఖ్యానంబుఁ జెప్పిన విని విస్మయంబంది దేవకీవసుదేవులు వాసుదేవు నంతఁ బుత్రమోహంబు విసర్జించి, పరమాత్మగాఁ దలంచుచు వర్తించి రని శుకయోగీంద్రుఁ డానతిచ్చిన విని పరీక్షిన్నరపాలపుంగవుం డిట్లనియె.

గీ. ఏమిచేసె కృష్ణుఁ డిటమీఁద యదువుల
నేవిధంబు తోడ నే పడంచె
భక్తజనులచేతఁ బ్రార్థితంబైనట్టి
పదము నెట్లు వొందె భవ్యచరిత. 146

వ. అని పలికిన రాజవరునకు యతివరుం డిట్లనియె. 147

సీ. ముని గణంబులతోడ మొనసిన బ్రహ్మయు
గణములు గొలువ శంకరుఁడు దేవ
బృందంబుతోనఁ ద్రిదివనుం డాదిత్యు
లశ్వినుల్ వసువులు నంగిరసులు
ఋభువు లప్సరసలు రుద్రులు సాధ్యులు
గంధర్వసిద్ధనాగమునులఁ గూడి
కింపురుషుల్ పితృ కిన్నర వర్గముల్
సంఘమై కృష్ణ దర్శనముఁ గోరి
ధరణి దివములఁ గల పదార్థములచేతఁ
బొలుపు మీఱుచు విభవసంపూర్ణ మైన
ద్వారకాపురి దేవకీతనయుఁడైన
విష్ణుఁ గాంచిరి వేదాంత వేద్యు నచట. 148

క. సుర లిట్లు వాసుదేవుని
మరుజనకుని దివ్యమైన మాల్యంబులచేఁ
గరమొప్పఁ బూజ చేసియుఁ
బరువడి వినుతించి రమరపంక్తులు సుజనా! 149

దండకము

శ్రీమన్మహేంద్రాది మౌళిస్థలీకీలి తానేకరత్నచ్ఛటాపుంజ సంరంజితాంఘ్రి ద్వయోదార లక్ష్మీమకుచద్వంద్వ నిక్షిప్తకస్తూరికా వాసితాత్మీయ వక్షస్థలాలంబి సత్కౌస్తుభోద్భాసితా నేకయోగీంద్ర హృత్పద్మపంకేరుహాంతర్నివాసా జగన్నాథ నీదాసవర్గంబుచే నెల్లకాలంబు బుద్ధీంద్రియప్రాణ వాక్చిత్తసంఘంబుచేఁ జింతితానేక దేహుండవై యుందు; దీశా మహామాయచే దుర్విభాగుండవై ధాతృభూతేశ లక్ష్మీశభావంబులం బొంది తత్తద్గుణస్థుండవై సర్వలోకోద్భవస్థిత్యపాయాది హేతుండవై యుందు; వీదేహి యుష్మత్పదాంభోజ భక్తిన్ విసర్జించి విద్యాశ్రుతధ్యాన దానక్రియాకర్మతంత్రంబుచే శుద్ధిఁబొందంగ లేఁడచ్యుతా మాకు యోగీంద్ర హృచ్చింత్యమైనట్టి నీపాద మెల్లప్పుడున్ మంగళార్థం బవుంగాక; నారాయణా! నీవు సుజ్ఞానసంపన్నులై యున్న సన్మౌనిసంఘంబుచే ముక్తి సంప్రాప్తికై వ్యూహలం దర్చితాకార విభ్రాజమానుండవై యుందు వాయ్వగ్ని నాజ్యాదుల న్వేదసన్మంత్రజాలంబుచే వేల్చు భూదేవసంఘంబుచే నాత్మజిజ్ఞాసులైనట్టి యోగీంద్ర బృందంబుచే వందనీయుండవై యుందు వెంతు న్విచారింప నీ మాయగాదే సురేశా వసుశ్రీగృహాపత్యవిత్తాది సంజాత దుర్మోహులై మర్త్యులాశా మహాపాశ సద్బద్ధులై బుద్ధిమార్గంబు వర్జించి విద్యాకులాచార లక్ష్మీమదోద్రేక సంపన్నులై కన్నులం గాన కత్యంత లాభంబునంజేసి నీపాదభక్తి న్విసర్జించి హీనంబులైనట్టి జన్మంబులం బొంది తప్తంబులై యుండు సంఘాతకూపంబులం దుండు రుత్పాహహాపా మహారూప నీ

కంఠికంబైనదామంబుతోఁ గూడిసంస్పర్ధియైలక్ష్మి వక్షఃస్థలంబందు నిత్యం
బు వర్తించు ముక్తిప్రదా పద్మజాతాదిబృందారకానీకముల్ గోప
గోగోపికారూపముల్ దాల్చి నీపాదభక్తిఁ బ్రవర్తింతు రత్యంతముం
జూడ మాయామహాపూరుషాన్యంబులై యున్న కాలస్వరూపంబు
దానైన నీపాదకంజంబు మాకెప్పుడు న్మంగళార్థం బవున్గాక; పద్మోద్భవుం
డాది నిర్మించె హేమాండ ముర్వీధరారణ్యరూపాభిరామంబుగాఁ జక్రి
హస్తా జగత్స్వామివై నీవు మాయాగుణోత్థంబులైనట్టి యర్థంబులం
బొందిఁ దద్గ్రాహివై పద్మపత్త్రంబులో నీటిచందానలిప్తుండవుంగాక
వర్తింతు వింద్రాదివంద్యా సమస్తావనీభార నిర్వాపణార్థంబు నై దేవకీ
దేవి గర్భాబ్ధిలో నుద్భవంబంది సంసారిదేవారి సంఘంబుల న్మర్త్యరా
జన్యవర్గంబులన్ మొత్తి యత్యంత హర్షంబుతో నల్లరేపల్లెలో గొల్ల
వారిండ్లు శోధించి చోరాధినాథుండవై బాలగోపాలురం గూడి తోడెట్టు
పాలందులో మీఁగడల్ వెన్నలున్ మెక్కి యొక్కమ్మడిన్ వమ్ముగా
కుండ క్రీడింతు వాశావిశాధీశతల్పా మనోజాత బాణానలాభీల కీలాభి
సంతప్తులై యున్న యీషోడశ స్త్రీ సహస్రంబులున్ యుష్మదీయేంద్రి
యక్షోభ సేయంగ లేరైరి నీపాదతీర్థంబులో కత్రయుంబున్ బవిత్రంబుగాఁ
జేయు సర్వాత్మకా! సర్వవంద్యా నమస్తే నమస్తే నమస్తే నమః. 150

క. ఈరీతిని వసుదేవకు
మారకుఁడై వెలయునట్టి మధుసూదనునిన్
నీరజభవ భవముఖ బృం
దారకులు నుతించి రధికతాత్పర్యమునన్. 151

వ. అంత నాఖండలాది దేవతామండలంబున కధినాయకుండగు చతు
ర్ముఖుండు పుండరీకాక్షునకు వెండియు నిట్లనియె. 152

ఆ. పూర్వమందు నీవు పుడమి భారము మాన్ప
నవతరించి దిశలయందుఁ గీర్తి
సత్యసంధులందు సకలధర్మము నిల్పి
నవడి నొంది తసురనివహములను. 153

సీ. యదుమహావంశమం దవతరించిన నీవు
దివ్యతేజంబునఁ దేజరిల్లు
చెరవున నుద్దామ వృత్తకర్మంబుల
నఖిలరక్షణకునై యాచరించి
జగములు నిలిపితి సజ్జనుల్ కలియందు
నీనామకీర్తన నెమ్మిఁ జేసి
సత్పథంబునకునై చనుదు రుజ్జ్వలరూప
మేదిని నీవు జన్మించి నూట
యిరువదేనగు వర్షమ్ము లిచటఁ జనియె
నమరకార్యంబు సాధితం బయ్యె విప్ర
శాపమున గ్రుక్కి యాదవుల్ సమయువారు
పరమపదవీథి జను మింక పద్మనయన ! 154

వ. అని యివ్విధంబునఁ బంకజాసనాదిబృందారకసంఘంబు లమంద
హర్షంబున ననేకవిధముల సన్నుతించిన వారలం జూచి వాసుదేవుం
డిట్లనియె. 155

చ. ఎఱుఁగుదుఁ జిత్తమందు విబుధేశ్వరు లిక్కడి రాక మున్న నే
ధరణిభరంబు మాన్ప ఘనదానవులన్ వధియించి వాఁడ దు
ష్కరమదగర్వసంపదలఁ గన్నులుగానని యాదవక్ష్మా
వరులను నేపడంచి యిదె వచ్చెద ముక్తికి సత్వరంబునన్. 156

క. వీరి వధింపక యేఁ జన
వారిధి దన మేరదప్పి వచ్చినక్రియ దు
ర్వారులగు యాదవులచే
భారంబగు దిరుగ భూమి భాగంబునకున్. 157

క. అని పలికి వాసుదేవుం
డనిపిన జలజాతపద్మభవాదులు వేడ్కన్
జనిరి నిజాలయములకును
మనమునఁ దత్పాదభక్తి మఱువక భూపా. 158

వ. అంత. 159

సీ. ఘూకసృగాలాది ఘోరజంతువు లెల్ల
పగలు విజృంభించి పలుకఁ జొచ్చెఁ
గాకకుక్కుటశుక క్రౌంచ శారికములు
రాత్రికూజితముల రమణ మెఱ
నశ్వవారంబులం దనలంబు వెలువడె
విలసితాన్నంబులు మొలక లెత్తె
నరుదవడిగృహములం దుత్పల లుదయించె
నొకజీవమునకు వేయొకటి పుట్టె
కడకు నీరీతి ననుదై వికమ్ములైన
ద్వారవుకాపుర సంభవోత్పాతములను
హరి నిరీక్షించి వరుసతో నాత్మపాద
భక్తులగు యాదవులఁ జూచి పలికె నంత. 160

ఆ. పొందరాని యట్టి భూదేవశాపంబు
దగిలె వంశమునకుఁ దప్ప దెచట
నిచట నుండవలవ దీరీతిగను మహో
త్పాతములు జనించెఁ బట్టణమున. 161

వ. అదిగాన సముద్రతీరంబున ప్రభాసతీర్థంబను పుణ్యతీర్థంబు గలదు. అందు దక్షుశాపదగ్ధుండై నిశాకరుండు స్నానముచేసి రాజయక్ష్మ వలన విముక్తుండై కళోదయంబు నొందె; నట్టి క్షేత్రంబునకుం జని భూసురపితృదేవగణంబులం దృప్తిఁబొందించిన మనకు సకల దురంతంబులు నివర్తించు; నని వసుదేవతనూభవుం డానతిచ్చిన యాదవులు సకలపదార్థపూరితంబులైన శకటంబులు సమకూర్చి పుత్రమిత్రకళత్రాది సమేతులై ప్రభాసక్షేత్రంబునకై ప్రయాణాభిముఖులైన సమయంబున. 162

ఆ. వె. పయనమునను వృష్ణిబలములఁ బరికించి
యుద్ధవుండు యోగయుక్తుఁ డగుచు
వేగ నరుగుదెంచి విష్ణు నీక్షణఁ జేసి
పాదయుగము నెరఁగి పలికె నతఁడు. 163

సర్వగ సర్వేశ సర్వజ్ఞ సన్నుత
సచ్చిదానంద విశ్వాధినాథ
సాహసాహితచక్రిసంహార సరసీరు
హాయతేక్షణ ఘనాద్యంతశూన్య
సనకాదియోగీంద్ర చారుమానస పద్మ
నిలయాతినిర్మల నిర్వికార
కంసచాణూరాది ఖండనాఖండల
ప్రముఖవందిత లసత్పాదయుగళ
సకల లోకైకనాయక చక్రిహస్త
కోటిమన్మథసమరూప కుంభినీశ
వామనాచ్యుత గోవింద వాసుదేవ
నిన్నుఁ దలఁచెద నేప్రొద్దు నిత్యచరిత. 164

దేవ యోగీశ్వర దేవేశ నీవిట
సకల యాదవ బలక్షయముఁ జేసి
మహిమీఁద నిలయంబు మాని కైవల్యంబుఁ
బొందుచున్నాఁడవు భువనవంద్య
నిశ్చయం బిది నేను నీపాదయుగళంబుఁ
బాసి యుండఁగలేను భవ్యరూప
కొనిపొమ్ము నీపదంబునకు న న్నచ్యుత
నీక్రీడ నరులకు నిఖిలపుణ్య
కారణముగాన వినుతించు ఘనులుదివ్య
లోకములఁ బొందుదురు పద్మలోచనాఢ్య
చతురశయ్యాసనాటన స్నానభోజ
నాదులందును విడువలే నసఘ నిన్ను. 165

సీ. భవముపభుక్తపుష్పములచే గంధాంశు
కములచే విరచితాకారయుతుఁడు
నగుచు నీయుచ్ఛిష్ట మనురాగమతిఁగోడ
భుజియించు వాఁడను భువనవంద్య
నీమాయఁ దరియింప నేర్తునే శ్రవణాది
మునులు నీభక్తిచే ముక్తికరిగి
రది గానఁ గర్మవిఖ్యాత మార్గంబున
ననయంబు వర్తించి యాదరమున
నిన్నుఁ దలఁచుచు మనమందు నీగుణంబు
లనుదినంబును వర్ణించు నట్టినాకు
దుస్తరంబగు నీమాయ దు.........
.కోణపాధీశ కువలయేశ. 166

వ. ఇవ్విధంబునఁ బ్రియసేవకుండగు నుద్ధవుండు పల్కిన దరహాసవిక
సితవదనుండై వసుదేవతనయుఁ డిట్లనియె. 167

క. ఏమాట నీవు పల్కితి
వామాట నిజంబు ముక్తి కరిగెదు కొఱకై
దామరససంభవాదులు
వేమఱు నను వేఁడి రటకు, వేగమ చనుదున్. 168

సీ. బ్రహ్మాదిసురలచేఁ బ్రార్థింపఁ బడియు నే
నంశంబుతోఁ డుత నవతరించి
దేవకార్యంబు సాధించితి నిటమీఁద
యదువంశ నాశనమగు మునీంద్ర
వారాసి యేడవవాసరంబునకును
ద్వారావతిని ముంచుఁ దడవులేక
మాచేత సంత్యక్త మగుచు నీలోకంబు
కలిసమాక్రాంతమై బలిమి చెడును

అంతఁ గలియుగ మాసన్నమైన పిదప
జను లధర్మంబుచేతనే జరుగువారు
గాని నిజబాంధవప్రీతి మాని నీవు
సముఁడవై భూమిఁ జరియింపు సంతసమున. 169

క. మానసవాగక్షిశ్రుతి
మానంబుల గృహ్యమాణ మగువస్తువు వి
న్నాణముగ నాశహేతువు
గా నెఱుఁగుము హృదయమందు గతజాడ్యుఁడవై. 170

క. పురుషునకుఁ నానార్థాం
తర సంజాతభ్రమంబు తద్దయు నతి దు
ష్కరనిజగుణదోషమ్మగుఁ
బరికింపఁగ నింద్రియములఁ బట్టఁగవలయుఁ. 171

వ. అది గాన నిరంకుశవ్యాపార పారీణంబులగు నింద్రియంబుల గుదియంగఁ దిగిచి మనోవికారంబుల నిగ్రహించి విత్తదారసుత బాంధవప్రీతి విసర్జించి సుఖదుఃఖములయందు సమత్వం బంగీకరించి ఈజగం బాత్మాధిష్ఠితంబుగా నెఱుంగుము, గుణదోషనిషేధంబులేక మదీయార్పితమానసుండవై విశ్వంబు మదాత్మకం బని నిశ్చయించి వర్తింపవలయు నని కృష్ణుండు పల్కిన నుద్ధవుండు భక్తిపూర్వకంబున వాసుదేవునకు దండప్రణామం బాచరించి బద్ధాంజలియై యిట్లనియె. 172

సీ. యోగీశ్వరేశ్వర యోగసంభవ కృష్ణ
నిశ్శ్రేయసార్థమై నీవు నాకు
నానతిచ్చినయట్టి యఖిలసన్న్యాస ల
క్షణము దుష్కరము నిష్కాము లైన
నాచరింపంగ లేరఁట భవన్మాయచేఁ
బూరితంబైన సంసారమందు
నా లక్షణముచెప్పు మది యథార్థంబుగా
నాచరించెద భృత్యుఁడైన యేను

దేహధారులై బ్రహ్మాది దివిజవరులు
బాహ్యవస్తువులందు సంభ్రాంతు లగుచుఁ
దిరుగుచున్నారు నీమాయఁ దెలియలేక
సంతతంబును మోహిత స్వాంతు లగుచు. 173

క. ప్రాకృత మాయను నీపద
ప్రాక్తులు దెలియంగలేరు పలుమఱు దానిన్
యుక్తులచే వివరింపను
శక్తులె శక్రాబ్జజాత శంకరులైనన్. 174

గీ. గృహముఁ గట్టుకొన్న గృహిణి గృహస్థుల
కైన యతులకైన ననుదినంబు
సర్వపాపహరము సత్సంగమంబు స
త్కీర్తనంబు లోకసమ్మతంబు. 175

క. అదిగాన సర్వలోకా
స్పదహృదయ ! సమస్తలోకపావన ! నిను నే
ముద మొదవ శరణమొందెద
సదయుఁడవై యానతిమ్ము సర్వం బధిపా. 176

వ. ఇవ్విధంబునఁ బ్రియసేవకుండగు నుద్ధవుండు పలికిన కంసమర్దనుం
డిట్లనియె. 177

క. తఱచై భూతలమునఁ గొం
దఱు మును లశుభాశయప్రధానం బగుసం
సరణమువలన నిజాత్మను
దెరువున జన నాత్మచేతఁ దిగుతురు విప్రా. 178

క. పురుషుం డాత్మకు నాత్మయ
గురువని మనమందుఁ దెలిసి కుపథంబులపైఁ
బరువులు వెట్టక నిలిచినఁ
బరమంబగు మన్నివాసభవనముఁ జెందున్. 179

గీ. సర్వమూలశక్తి సహితుఁడనగు నన్ను
సాంఖ్యయోగవిధులు సంతసంబు
భావమందు పురుషభావంబు గా విచా
రించి తలచుచుందు రెట్టి యెడల. 180

సీ. పరగనేకద్విత్రి బహుపాదముల తోడ
వర్తించు జీవులు వరుసఁ బెక్కు
లాజీవకోటిలో నభిమతం బైనట్టి
నరవరాకారంబు నాకుఁ బ్రియము
గాన యోగీంద్రు లేకాలంబు సంతత
ధ్యానయోగంబున దనివిమెఱపి
యనుమానములచేత నగ్రాహ్యుఁ డగునన్ను
ఘనలక్షణగ్రాహ్యు గానెఱింగి
స్వాంతపంకజమధ్యమ స్థానమందు
జీవపరమాత్మ భేదంబు నేవగించి
శంఖచక్రాబ్జకౌస్తుభ శార్ఙ్గఖడ్గ
సహితుగఁ దలఁతు రనయంబు సంతసమున. 181

వ. మఱియు నవధూతసంవాదంబు నాఁబఱగునొక్కపురాణేతిహాసంబుఁ
జెప్పెద నాకర్ణింపుము. 182

క. యదువను పేరఁ గల మా
పదునాలవ తాతయతఁడు పావనమూర్తిన్
సదయుని భయరహితుని జన
విదితుని నవధూతఁ జూచి వెస నిట్లనియెన్. 183

సీ. యోగీంద్ర యెచ్చోట నుండి యేతెంచితి
రీలాగు బాలుని లీలమీఱి
రూపవిద్యాజ్ఞాన రూఢమూలుండవై
జడుని చందంబున జడతఁబొంది

కామలోభదవాగ్ని కలితులై జనులెల్ల
సంతప్తదేహులై సంచరింప
పవమానసఖువల్లఁ బాసి గంగా జల
స్థితమైన కరిరాజుగతిని బొల్చి
తాప మందక ఘనపదార్థముల యందు
వాంఛ వర్జించి యానందవశుఁడవైన
కారణం బెయ్య దిది నాకుఁ గ్రమము తోడ
నాన తీయంగవలయు విఖ్యాతచరిత. 184

వ. అని పలికిన యదునరునకు నవధూత యిట్లనియె. 185

క. గురువులు గల రిరువదినలు
గురు నాకును వారివలన గుణమొక్కొకటిన్
బరికించి చూచి పొందితిఁ
బరమజ్ఞానంబు నభయపావనచరితా. 186

చ. అని యవధూత పల్కిన మహాద్భుతవృత్తి దలిర్ప వానికి
ట్లనియె యదుప్రభుండు వసుధామర యెవ్వరికైన నొక్కఁడే
వినుతగురుండు గాని పదివేవురు లేరట నీవు నాకుఁ జె
ప్పిన వచనంబు చాల విని పెద్దవిచారము దోఁచె నామదిన్. 187

వ. ఇట్లు యదుపుంగవుండు యుక్తియుక్తవచనంబులు పలికిన యతి
వరుం డిట్లనియె. 188

గీ. అడిగినట్టి మాట కనువుగా నుత్తరం
బీయకున్న జ్ఞానహీనుఁ డండ్రు
గాన నుత్తరంబు క్రమముగాఁ జెప్పెద
రమణ నీవు సేయు ప్రశ్నలకును. 189

వ. వినుమింక నీ వడిగిన వచనంబులకు సవిస్తరంబుగా నుత్తరంబు చెప్పెద; భూమియు ననిలంబును, నాకసంబును, ననలంబును కళానిధియును, భానుండును, కపోతంబును నజగరంబును సముద్రంబును శలభంబును, ద్విరేఫంబును, గజంబును, మధుమక్షికయు, హరిణంబును, మత్స్యంబును, పింగళయును, కమఠంబును, బాలకుండును, కుమారికయును, శరాకారుండును, సర్పంబును, నూర్ణనాభియు, కణుందుటీఁగయు ననఁబఱగు వీని వలన నొక్కొకగుణం బంగీకరించి పుత్త్రదారాది మోహంబు విసర్జించి జగం బనిత్యంబుగాఁ దలంచి పరమపద నివాసంబు కొఱకునై హరినామస్మరణంబు సేయుచు వసుధాతలంబున సంచరింతు నది యెట్లనిన. 190

గీ. భూతధాత్రిభంగి భూతావృతుండయ్యు
దనమనం బులోన ధైర్య మొదవ
సత్త్వమార్గమందుఁ జలన మించుక లేక
చనునతండు సత్య సమ్మతుండు. 191

క. పరిమళము దెచ్చివాయువు
పరులకు సౌఖ్యంబు జేయు పగిదిఁ బరార్థ
స్థిరచిత్తుఁడగుచు వాంఛా
విరహితుఁ డగువాఁడె యోగి వీక్షింపంగన్. 192

గీ. అరయఁ బార్థివంబు లైనట్టి దేహంబు
లందు జొచ్చి తద్గుణాశ్రియుండు
నగుచు వానిగూడి యలసి తిరుగక యాత్మ
నాత్మతోడఁ గూర్చు నతఁడె యోగి. 193

క. అరయఁగ నంత ర్బహిరా
వరణంబుల యందు జీవ వర్గములందున్
బరము విధంబున నాత్మను
బరిపూర్ణునిగా నెఱుంగు భావమువలనన్. 194

క. ఆయాకాశము విభువై
వాయు సహాయంబులైన వనదంబులచే
నేయెడ లిప్తముగా వె
ట్లా యోగి చరింపవలయు నగుణస్థుండై. 195

గీ. స్నిగ్ధ మధుర యుక్త జీవనంబులరీతి
నరుల యోగి పావనంబు సేయు
ప్రేక్షణంబుచేతఁ బ్రభుకర స్పర్శచే
నయము మీఱఁ గీర్తనంబుచేత. 196

గీ. కాంతి గలిగి తపము కతన సందీప్తుఁడై
యుదర భాజనత్వ ముడుగ కెపుడు
సర్వభక్షుఁడైన సప్తజిహ్వునిభాతి
నిర్మలాత్ముఁ డగుచు నిలువవలయు. 197

క. అజమాయాసృష్టంబగు
త్రిజగంబునఁ గలసి సర్వదివ్యాకృతియై
యజరామరణుండై పం
కజనాభుఁడు సమిధ నగ్నికరణి వసించున్. 198

శా. భావింప న్బ్రభవాప్య యాదులగు నీభావంబు లెల్లప్పుడున్
దేవాధీశునకైన దేహగుణముల్ దేహంబువడ్డప్పుడే
జీవుం డన్యశరీరమధ్యగతుఁడై చేష్టావశస్వాంగుఁడై
జీవించున్ యతి సూక్ష్ముఁడై తనరు రాజీవార చందంబునన్. 199

క. ఈచందంబున దేహం
బాచంద్రార్కంబు నిల్వ దని యెఱిఁగి మదిన్
యోచింపక యోగీంద్రుఁడు
భూచరణము సేయవలయుఁ బొదలిన వేడ్కన్. 200

మ. తిరమై భూరుహగుల్మ పర్వత జలాదివ్యక్తి సంక్రాంతుఁడై
పరిపూర్ణుండగు నాత్మఁదద్గతునిగా భావింతు రజ్ఞుల్ సము
ద్ధురసుజ్ఞాన పరాయణుల్ తదితరస్థుల్ గావిచారించి వే
మఱు నప్రాశ్యనిరీతిఁ జూతురు మనోమార్గంబుచే నిత్యమున్. 201

ఉ. దారలయందు పుత్రధనధాన్యములందున నేకభంగులన్
గూరిమిఁజేసి మర్త్యుఁ డతి ఘోరవియోగజ దుఃఖమగ్నుఁడై
నేరుపు దక్కి చిక్కువడి నీతివివేకవిహీనుఁడై మహా
భారముతోఁ గపోతమను పక్షివిధంబునఁ బోవు నష్టమై. 202

వ. అది యెట్లనిన 203

సీ. ఎలమి నవ్వనములోపలఁ గపోతంబొక్కఁ
డనుకూలభార్యాసహాయుఁ డగుచు
ననువుతో భూరుహంబునఁ గూడు నిర్మించి
మేలిమియగు మేఁత మేసి యందు
గరిమ నన్యోన్యాంగకముల సంస్పర్శన
మాచరించుచుఁ జిత్తమందుఁ గూర్మి
సలుపుచు నేర్పొప్పు సంతానంబును బొంది
గొనకొని విహరింపఁ గొంతకాల
మునకుఁ గాంచెను దత్పత్ని ముదముతోడ
నండములు మూడుఁ నాల్గింటి నవియుఁ గొన్ని
యహరహంబుల కవిసి సర్వాంగకములు
లావుసమకూరి పిల్లలై లేవఁ బొదలె. 204

ఉ. ఆరయ నొక్కనాఁడు వనమందుఁ జరించుపులుబ్ధకుండునా
భూరుహమెక్కి పక్షు లటువోవఁగఁ జూచితదీయమాంసవాం
ఛారమితాత్ముఁడై మిగుల సంతసమందుచు గూటివాకిటన్
నూరువిధంబుతోనురులనూఁది తెలంగిన యంతలోపలన్. 205

గీ. కడుపునిండ మేసి కవగూడి మున్నాడి
వచ్చి పతగకాంత వైవుదప్పి
యురులలోనఁ జిక్కి యున్నట్టిపిల్లలఁ
జేరబోవ దాన చిక్కువడియె. 206

ఏకాదశ స్కంధము

— హరిభట్టారకుఁడు —

క. ఈరీతి నురులఁ జిక్కిన
దారాపత్యములఁ జూచి తత్పతి దుఃఖా
పూరితనిజమానస సం
ప్రేరితుఁడై యిట్లు పలవరింపఁ దొడంగెన్ 207

సీ. పరమపాతివ్రత్యపావనురాలైన
భార్యయుఁ బ్రాణమై పరఁగుసుతులు
నురులచేఁ జిక్కువడున్నారు. నాకింక
నెయ్యది దిక్కు, నే నెట్లునిలుతు
నొకటి విచారింప నొక కర్మమే తెంచె
దైవికయత్నంబు దప్పదెచట
వీరలఁ బాసి నే ధీరతనెట్లుందు
దిగనాడి చనఁచున్న దిటుకఁటుంబ

గీ. మనుచు బెగ్గిలి విరహాకులాత్ముఁడగుచు
బెక్కువిధముల విలపించి బీరముడిగి
పాయరానట్టి కూరిమిఁ బాయలేక
తగులువడె నందుఁ బతగంబుఁ దత్తరమున. 208

క. తగిలిన పతగంబుల నా
యగచరుఁడు వధించి చిక్కమం దిడుకొని, వాఁ
డగణిత హర్షసముజ్జ్వలుఁ
డగుచుం జనె నిలయమునకు యదువంశనిధీ. 209

క. ఈరీతి మోహావశమున
దారాపత్యాదులందుఁ దత్పరుఁడై, స
ర్వారంభ హీనుఁడగుచును
జేరువ నరకంబులందుఁ జెందునరుండుర్. 210

క. ఏనరుఁడైననుఁ గానీ
మానవలోకంబుఁ బొంది మతిమంతుండై
శ్రీనాథుని మదిఁ దలఁపని
యానరుఁ డారూఢపతనుఁ డనఁగాఁ బరఁగున్. 211

ఆ. పట్టె డంతయైనఁ బరిపూర్ణమైనను
రుచివిహీనమైన రుచ్యమైన
కణఁకఁ గోర్కిలేక గ్రాసంబువచ్చిన
నజగరంబుమాడ్కి నందవలయు 212

గీ. జీవనంబుగల్గి చేవ మీఱినవేళఁ
బూని జీవనంబు లేనివేళ
నుబ్బుసుక్కు లేక యుండంగవలయును
సాగరంబుమాడ్కి యోగయుతుఁడు 213

క. శలభము సంతత దీప
జ్వలనంబున సమయునట్లు వామాక్షులయు
జ్జ్వల భూషాంబర వాంఛా
కలితుండగు నరుఁడు వొందు ఘననరకంబుల్. 214

క. జవమునఁ దుమ్మెద పుష్పా
సవపానము సేయురీతి శాస్త్రాంతర సం
భవ సారములను మునిపుం
గవుఁ డాచరణంబు సేయఁ గల్గును సుఖముల్. 215

క. దారువినిర్మితకాంతా
కారములును ముట్టనేని ఘనుఁడగు యతి తా
నేరుపు చెడి బద్ధుండగు
గారవమునఁ గరిణిఁజేరు కరిచందమునన్. 216

క. అధికాసవసంగ్రహమున
మధుమక్షిక మడియుకరణి మహిలో యతి దు
ర్విధమున బిక్షాసంగ్రహ
మధమంబుగఁ జేసెనేని హతపుణ్యుఁడగున్. 217

ఆ. జనులచేత దుఃఖసంచితంబై యుప
భోగములకు రాక పోవుధనము
కూర్చి జుంటియీఁగ కూర్చు తేనెయమాడ్కి
పాలుపుమీఱి యన్యభోగ్యమగును. 218

క. నెలకొన్న వేడ్కయతి రా
మలగీతము వినఁగవలదు మాటికి, వినినన్
దలఁపెక్కి ఋష్యశృంగుని
వలెఁ దద్గతహృదయుఁ డగుచు వర్తన విడుచున్. 219

క. గీతము చెవులకు సోకిన
చాతురిఁ దనుమఱచి మృగము సమసినకరణిన్
గీతము విని యతి తద్వశుఁ
డై తా సుజ్ఞాన మడఁగి హతుఁడగు నధిపా. 220

క. రసమోహితులై మర్త్యులు
రసనాదోషంబువలన రాయిడి పడుచున్
దెసచెడి మీనంబులక్రియ
నసమాంతక పాశబద్ధులగుదురు దఱచై. 221

క. అనయము జిహ్వాచాపల
మున నింద్రియజయములేక ముక్తికిఁ బదిలం
బున జనెడి మార్గమెఱుఁగక
మనుజుఁడు సమవర్తిలోక మందువసించున్. 222

క. జిహ్వాచాపలసహితుఁడు
బహ్వాశాకలితుఁడగుచుఁ బతితుండగు, నా
జిహ్వాచాపల రహితుఁడు
బహ్వామరసమేతుఁడగుచు వడిఁ జను దివికిన్. 223

సీ. నెఱి విదేహమహావనీపురమునఁ రాజ
వీధిఁ బింగళ యను వేశ్య గలదు
తన్మూలమునఁ గొంత తత్త్వమే నెఱిఁగితి
నా కథావృత్తాంత మాదినుండి
విస్తరంబుగ నీకు వివరించి చెప్పెద
విను మాదరంబున విమలచరిత
యా వేశ్య యొకనాఁడు భావంబులో నర్థ
సంగ్రహార్థం బాత్మసఖుని మొఱఁగి

గీ. గరిమఁ గూరిమిసల్పు వాక్యములచేత
రాకపోకల వచ్చువారల మనంబు
లందు మన్మథభావంబు లాముకొనఁగ
రమణ వర్తించె నిజమందిరంబునందు. 224

క. ధనమిచ్చువానిఁ బిలిచెద
నని రాత్రిట నిద్రమాని యా మానిని వీ
థిని దిరుగాడఁగ దన్మన
మున నొక నిర్వేద మొదవె ముక్తిప్రదమై. 225

వ. ఇవ్విధమున నిద్రాసుఖము పరిత్యజించి విత్తాశాపరవశయై నిశా
సమయంబున రాజమార్గంబునఁ దిరుగాడుచు నధికశ్రమంబు నొందిన
యా వేశ్యాలలామ మానసంబున నిర్వేదంబు జనియించిన నాత్మలో
నిట్లనియె. 226

క. రతిపతితోఁడుణ సమ్మై
రతిసేయఁగ నేర్పుగలిగి ప్రబలుండగు నా
పతిఁ గాదని, పరపురుషునిఁ
బతిగా మతిఁగోరు నాకుఁ బాపంబౌదవే. 227

సీ. సర్వలోకేశుని సచ్చిదాకారుని
వాసుదేవుని భక్తవనజమిత్రుఁ
జింతింపనొల్లక చింతాశతంబుచే
స్రుక్కి విత్తాశచే నుక్కుమిగిలి
చర్మాస్థి.రక్త మాంసావృతంబై నట్టి
కష్టదేహంబు విక్రియముసేసి
ధనసంగ్రహము సేయ మనమున నూహించి
వీథులఁ దిరుగాడి వెఱ్ఱినైతి

గీ. ననుచుఁ బింగళ రోసి, విత్తాశ మాని
హరిఁ బరేశునిఁ జిత్తాబ్జమందునిలిపి
చారుపుష్పాభినిర్మిత శయ్యమీఁద
బ్రియునితోఁ గూడ నిద్రించెఁ బ్రేమతోడ. 228

మ. గురుసంసారమహార్ణవాంతరనిమగ్నుండై, దురాశాపరం
పరచే నష్టవిలోచనుండగుచు, నాపత్పంకసంలిప్తుఁడై
వరుసన్ గాలమహాహిజిహ్వాతుదపై వర్తించు నీ జీవునిన్
హరిదక్కన్ బరులెవ్వ రోపుదురు సత్యాచార రక్షింపఁగన్. 220

సీ. దేహంబు నిజమని తెలివితోఁ జూచిన
బుద్బుదంబులరీతిఁ బోవునడఁగి
విత్తంబు నిజమని వీక్షింప నదిమోహ
జనకమై తొరఁగును దనకురాక

రూపంబు నిజమని రూఢితోఁ గొనియాడ
ఘనజరాపంచాస్యబాధితంబు
సంపద నిజముగాఁ జర్చించిపలికిన
మెఱుపుచందంబున మెఱసిపోవు

గీ. అరయఁ గాంతాత్మ సంజాతులప్పు వారు
పూర్వకర్మంబు లనుభవంబునకు రాక
మాననేరవు గాన నీ మమత విడిచి
చింత సేయంగవలయు లక్ష్మీశపదము. 230

క. కురరంబొక్కటి మాంసము
కరమునఁ గొని మింటినెగయఁగాఁ జూచి మదో
త్కరమై పతంగసంఘ
మ్మతిముఱిఁ దన్మాంసమునకు నరిగినపిదపన్. 231

గీ. బలిమితోడ మింటఁ బఱదెంచుపక్షుల
నీక్ష సేసి మోహమెల్లమాని
మాంస మూడఁ దన్ని మది వాంఛ సేయక
కురర మరిగె నెలవుగూఁటికడకు, 232

క. ఆకురరముచందంబున
శ్రీకాంతలయందు వాంఛ సేయక, ప్రాప్తం
బే కొలఁది నా విధంబునఁ
బోకడఁ గని నరుఁడు దృప్తిఁబొందఁగ వలయున్. 233

క. మానము నవమానము సరి
గా నూహయొనర్చి యేను గతకలుషుఁడనై
పూనిక నాత్మారాముఁడ
నై నయమున సంచరింతు నర్భకుపగిదిన్. 234

సీ. ఒకనాఁడు ధరణిలో నొక విప్రకన్యక
కౌతుకంబున నింటి కావలుండి
బంధువు లేతేర భక్తితో వారల
కతిముదంబునఁ బాద్య మర్ఘ్య మొసఁగి
తద్భోజనార్థమై ♦ తతి రాజనంబులు
వరుస దంపఁగ శంఖవలయపంక్తి
ఘల్లుఘల్లని మ్రోయఁ గమసిగ్గువడిఁ జేత
నొకటి నిల్వఁగఁ వైచియున్నదాని

గీ. వరుసతో నొక్కటొకటి పోవంగఁజేసి
నంత నొరయిక లేనిచో నారవంబు
లణఁగిపోయిన సంతోషమగ్గలింప
దంచె రాజనములు బాలధన్యశీల. 235

ఆ. ఆ కుమారికంకణాళి చందంబునఁ
బెక్కుయుతులుఁగూడ బెనఁగు జగడ
మొక్కఁడైన మాట లుడిగి నిశ్చలచిత్త
సహితుఁడగుచుఁబొందు సత్పదంబు. 236

మ. శరకారుండు శరంబుమీఁద నిజదృక్స్వాంతంబు లేకంబుగా
నెఱి సంధించి, దదేకనిష్ఠుఁడగుచున్ వీక్షింపుచో ముందఱన్
తురగంబెక్కినరాజు గాంచనిక్రియన్ దోరంబుగా యోగిబా
హ్యారుచిజ్ఞానము♦ మాని చేర్పవలయున్ యజ్ఞేశుపైఁజిత్తమున్. 237

♦ తతి=ఊశబ్దమిచ్చట రహస్యము లేకయే కాంతముఅనునర్థమునఁబ్రయుక్తము-
మూలములో:—
తేషామభ్యవహారార్థం శాలీన్ రహసి పార్థివ! అవఘ్నంత్యాః ప్రకోష్ఠస్థాశ్చుక్రుశుశ్శంఖాస్స్వనం మహత్.

♦ పాఠాంతరము—రౌతు. కాని 'రాజు' పాఠము యుక్తమని తోఁచెడిని-
మూలములో యథేషుకారో నృపతిం వ్రజంత మిషౌ గతాత్మా న దదర్శ పార్శ్వే.

క. చీమలు పెట్టిన పుట్టలఁ
బాములు సుఖియించునట్లు పరమజ్ఞానుల్
ప్రేమంబునఁ బరగృహమున
వేమఱు సుఖియింతు రధిక విభవముతోడన్. 238

చ. అరయఁగఁ నూర్ణనాభిహృదయమ్మునఁ దంతువితాన మొప్పఁగా
బరువడితో రచించి యది భగ్నము సేసి గ్రహించునట్లు, వే
మరు హరి భూతపంచకసమన్వితసృష్టి సృజించి దాని సం
హరణము సేయు నంత్యమున నక్షయరోషకషాయితాత్ముఁడై. 239

ఆ. నరుఁడు కూర్మినైన నతిరోషమునైనఁ
జిత్త ♦ మేమిటందుఁ జేర్చునేని
నతఁడు తత్స్వరూప మగుచుండు షట్పదా
క్రాంతమైన కీటకంబు కరణి. 240

వ. ఇవ్విధంబున నేను భూమివలన క్షమయును, వాయువు వలనఁ బరోప
కారంబును, ఆకాశంబువలనఁ గాలసృష్టగుణాసంగమంబును, జలం
బువలన నిత్యశుచిత్వంబును, అనలంబువలన నిర్మలత్వంబును, నిశాక
రునివలన నధికాల్పసమత్వంబును, సూర్యునివలన జీవనగ్రహణ
మోక్షణంబులును, కపోతంబువలనఁ బుత్రదారాదిస్నేహవిసర్జనం
బును నజగరంబువలన స్వేచ్ఛాసమాగతాహారభోజనంబును,
సముద్రంబువలన నుత్సాహశోషణపరిత్యాగంబును, శలభంబు
వలన శక్త్యనుకూలకర్మాచరణంబును, షట్పదంబువలన సార
గ్రహణ సామర్థ్యంబును, గజంబువలన కాంతావైముఖ్యంబును,
జుంటీఁగవలన సంగ్రహణార్జవంబును హరిణంబువలన నిశ్చలచిత్త
ప్రచారంబును, మీనంబువలన జిహ్వాజయంబును, పింగళవలన
యథాలాభ సంతుష్టియును, గురరంబువలన మోహత్యాగంబును

♦ ఏమిటందు = ఈశబ్దము 'దేనియందైనను' అను అర్థమునఁ బ్రయుక్తము మూలములలో. 'యత్ర యత్ర మనో దేహీ ధారయేత్ సకలం ధియా స్నేహాద్ద్వేషాద్భయాద్వాపి యాతి తత్తత్స్వరూపతాం'.

బాలకునివలన చింతాపరిత్యాగిసుఖంబును, కుమారికవలన సంగత్యాగంబును, శరకారునివలనఁ దదేకనిష్ఠత్వంబును, సర్పంబువలన బరగృహనివాసంబును నూర్ణనాభంబువలన సంసారవినిహతజ్ఞాన విచ్ఛేదంబును, కీటంబువలన లక్ష్యగతజ్ఞానసంపాదకంబును, నభ్యసించి విరక్తుండనై యహంకార మమకారంబులు మాని పుర వనగ్రామ పర్వతంబులయందు సంచరింపుదు. మఱియును. 241

శా. జాయాపత్యధనాదులం దగిలి సంజాత భ్రమోన్మత్తుఁడై
మాయామారూపశరీరమెత్తి భువిలో మర్యాదవర్జించి, య
న్యాయప్రాప్తి పదార్థ సంగ్రహములం దాసక్తుఁడై మోక్షణో
పాయంబుల్, వెనఁజింతసేయఁడు గుణభ్రాజిష్ణుఁడై మర్త్యుఁడుల్.

సీ. నేత్రముల్ పరకామినీరూపములయందు
రసన తియ్యని పదార్థములయందుఁ
సంగతి చర్మ మాలింగనాదులయందు
శ్రోత్ర మసత్కథాసూత్రమందుఁ
బరికింప నాసిక పరిమళంబులయందు
మానస మన్యాయమార్గమందు
ధీరవాక్యముల సత్కీర్తనంబులయందు
కర మన్యజనధనగ్రహణమందు.

గీ. దినదినంబున రూఢివర్తించుఁగాని
పొలుపుతోడుతలక్ష్మీశుఁ బొందలేవు
కానమర్త్యుండు వీని నేకంబుజేసి
నలిననాభుని నేప్రొద్దుఁదలఁపవలయు. 243

సీ. ముదిమి దేహమ్ముపై మోపకరింపకమున్న
జోకమై రోగముల్ రాకమున్న
దిలమైన (?) చీకటుల్ దృష్టిఁ గప్పకమున్న
పరుసనై నర లేరుపడకమున్న

మదిలోన బుద్ధులు చెదరిపోవకమున్న
యొడికమయినలావు చెడకమున్న
ఘనమారుతముఁల నంగములు దీయకమున్న
ప్రాణముల్ దల్లడ పడకమున్న

గీ. కంఠనాళంపుజాడపైఁ గ్రమ్మిశ్లేష్మ
మగ్గలింపకమున్న దేహాభిమాన
ముడిగి దేహంబు నిజము గాకుంట యెఱిఁగి
సేయవలయును బరలోకచింత నరుఁడు 244

చ. సరసిజ సంభవుండు నిజశక్తిని భూరుహ పర్వతాదులన్
బురపశుపక్షికీటములఁ బొల్పుగ ధాత్రి సృజించి వానిచేఁ
బరువడిఁ దుష్టిఁబొందక శుభంబున బ్రహ్మవిలోకనక్రియా
పరుఁడగు మానవోత్తమునిఁ జన్మగఁజేసి తరించె వేడ్కలన్ 245

మ. వినుతింపన్ బహుసంభవాంతముల సద్విజ్ఞాన సంపన్నుఁడై
మనుజాకారముఁ బూనియందు వసుధామర్త్యత్వ మంగీకరిం
చినయాజీవుఁడు మృత్యునగ్గలికమై చెండాడుచున్నంతక
న్నను మున్నాఁడిఁ దలంపగాఁవలదె సన్మానమ్ముతో మాధవున్

వ. అని యివ్విధంబున నయ్యవధూత నిజవృత్తాంతం బెఱింగించిన విని సంతసంబంది మత్పూర్వుండైన యదువు పుత్త్రదారధనాదులయందు మోహంబుఁ బరిత్యజించి సమ్యగ్జ్ఞానసమేతుండై పరమపదంబు నకుఁ జనియె నని యీయుపాఖ్యానంబు వాసుదేవుం డుద్ధవునకు నానతిచ్చి మఱియునిట్లనియె. 247

క. కలిమందుఁ బుత్త్రదారా
పుత్త్రులయందు నయంబుఁగూర్మి పొదలుచునుంటల్
కలలోన రాజ్యమేలఁగఁ
గలిగినయట్లరసిచూడఁగా మునివర్యా 248

సీ. వరుసతోఁ శత్రుషడ్వర్గంబుఁ బరిమార్చి
మాత్సర్యమందున మట్టుపడక
కల్లమాటలుమాని ఘనవిత్తసుత వధూ
బాంధవస్నేహంబుఁ బరిహసించి
ధర్మమార్గంబును దప్పి వర్తింపక
లోకమధ్యస్థ మంగీకరించి
ఆకారవిభవ విద్యాకులాహంకార
ములనిక్కి మిక్కిలి మోసపోక

గీ. మొదలు వలియించి, నియమసంయుక్తుఁడగుచు
సంతతంబును బుణ్యదేశాశ్రమములఁ
దిరుగులాడుచు భక్తితో గురుపదాబ్జ
యుగము సేవింపవలయు నత్యున్నతముగ 249

క. బహువిఘ్నంబులఁ జెందక
సహజ జ్ఞానంబుతోడ సత్యవ్రతుఁడై
విహితాచారంబున నరుఁ
డహితాత్ముల యెడ సమత్వమందఁగ వలయున్ 250

సీ. వేద సూక్తార్థంబు వీక్షింపనేరక
కర్మమార్గము మించుగాఁ దలంచి
బుధులుకొందఱు యజ్ఞములచేత నింద్రాది
దివిజులఁ దృప్తిఁబొందించి పిదప
దేవలోకముఁ బొంది దేవాంగనా జనం
బులఁ గూడి తద్గానమునను జొక్కి
వసుస గంధర్వ కిన్నరులు సన్నుతిసేయఁ
బుష్పకారూఢులై పొలుపుమీఱి

గీ. కొంతకాల మీరీతినిఁ గోర్కిదీర
నమరలోకస్థ సౌఖ్యము లనుభవించి
పుణ్యమంతయు క్షీణమై పోవునపుడు
దిరుగ జన్మింతు రుర్విపైఁ దేజముడిగి. 251

సీ. యజ్ఞాతులందు దుష్ప్రజ్ఞానమేతులై
మహిని సర్వజ్ఞులమంచుఁ గొంద
ఱామ్నాయమార్గ గూఢార్థంబు లెఱుఁగక
విధిలేక పశువుల విశసనంబు
నేసి యా పశుపురోడాశ ఖండంబుల
నగ్నిలోపల వేల్చి యఖిలభూత
భేతాళములకు సంప్రీతి తోడుతఁ దృప్తి
సమకూర్చు జీవహింసకులు, మీఁద

గీ. నపునరావృత్తికరమైన యట్టి పదముఁ
జెంద నేరక యాత్మవంశీయులైన
యట్టి వారలతోఁ గూడి హర్ష ముడిగి
పడుదురతిఘోర నరకకూపములలోన. 252

ఉ. నిర్మలుఁడైన నన్ను మదినిల్పక కొందఱు బుద్ధిహీనులై
కర్మములాచరించి యధికశ్రమ సంకలితాత్ములై మహా
ధర్మము సంగ్రహించి యటఁ దత్ఫలమందు విషక్తచిత్తులై
నిర్మలభూమిలోన జననంబులఁ బొందుదు రెల్లకాలముల్. 253

ఆ. లోకపతులకైన లోకంబులకునైన
వనజభవునకైన మునులకైన
దివిజవరులకైన దిలముతో (?) నావల్ల
భయము కలిగియుండు భావమందు, 254

సీ. గుణములు కర్మమార్గోన్నతిఁ బుట్టించు
గుణములు సృజియించు గుణగణంబుఁ
గనుక నీజీవుండు గుణసమాకాంతుఁడై
బలిమిఁ గర్మఫలానుభవము సేయు
వరుసతోఁ దద్గుణ వైషమ్యమొందాఁక
నందాఁక నానాత్వమాత్మయందు
నానాత్వమొందాఁక నంతపర్యంతంబుఁ
బారతంత్ర్యంబునఁ బ్రబలియుండు

గీ. జీవుఁడెందాఁక స్వాతంత్ర్య భావమందు
నంతపర్యంత మాదినాయకునివలన
భయము గలదని నరుఁడు తత్వంబుఁదెలిసి
వేడ్కతోడుత నన్ను సేవింపవలయు, 255

వ. ఇవ్విధంబున వాసుదేవుం డానతిచ్చినఁ బ్రియసేవకుండగు నుద్ధవుఁ
డిట్లనియె. 256

ఆ. అరయ దేహజంబులైనట్టి గుణముల
యందు వర్తమానుఁడైన దేహి
తద్గుణంబుచేతఁ దద్దయు దృఢబద్ధు
డగునొ కాడొ నాకు నానతిమ్ము. 257

క. ఏవిధమున లక్షితుఁడగు
నేవిధమునఁ గ్రీడసేయు నేవి భుజించున్
ఏ విధమునఁ జరియించును
జీవుఁడు గుణబద్ధుడగుచుఁ జిత్రచరిత్రా. 258

శా. విద్యావిద్యలు నా శరీరములుగా వీక్షించి యీ రెంటిలో
నాద్యంబై తనరారుచున్నయది మోక్షాఖ్యంబుగాఁ జూడుమా
విద్యానామకమైన వస్తువది సద్విజ్ఞానరూపంబు, త
ద్విద్యాన్యం బపవర్గబంధకరమై వేధించుసుజ్ఞానముల్. 259

వ. మఱియు బద్ధముక్తులకు వైలక్షణ్యంబుఁ జెప్పెద. విరుద్ధధర్మంబు గల రెంటిని నొక ధర్మంబందుఁ బ్రవర్తించువానిగా నెఱుంగుము. ఒక్క మహీరుహంబందు ననోన్య మిత్రత్వంబు బాటిల్లుచు నిజ నిలయంబందు సుపర్ణద్వయంబు వర్తించు నందొక్కటి పిప్పలాశి యయ్యె. తదితరంబైన యది యశనఖాదనంబు సేయక బలసమేతంబై యధికంబుగ వర్తించు. నం దవిద్యాసహితంబైనది నిత్య బంధనంబునఁ, విద్యాసహితంబైనది నిత్యముక్తంబయ్యును వర్తించును. ఇట్టి మాయా రూపంబైన మహీరుహంబును సమ్యగ్జ్ఞానంబున నెఱింగి యర్థంబుల నింద్రియములచేత గ్రహింపుచు వికార రహితుండై సంచరించు- పరమయోగి ముక్తుండగు దైవాధీనంబగు శరీరంబుచేఁ గర్మాచరణంబు సేయుచుఁ గర్తృత్వంబు భజియించి జీవుండు బద్ధుండగు ఇట్లు బద్ధముక్తలక్షణం బెఱింగి శయనాసనాటన మజ్జనదర్శనస్పర్శనఘ్రాణభోజన శ్రవణాదిగుణంబుల నంగీకరింపని విద్వాంసుండు ముక్తుండగు, మఱియును, 260

సీ. పగగొని పఱదెంచు పశుఘాతకునియందుఁ
బూజసేయఁగ వచ్చు పుణ్యునందు
రోషహర్షంబులు రూఢిగా వర్జించి
సర్వమానవులందు సమతఁబొందిఁ
నెలగొని పరులపై నిందాస్తుతులు మాని
పరపదార్థంబుల వాంఛవిడిచి
అర్థితోఁ బుత్రదారాదిమోహంబుల
దిగనాడి మదిఁలోనఁ దెల్విగల్గి

గీ. శబ్దమయమైన బ్రహ్మంబుఁ జక్కనెఱిఁగి
తద్గతస్వాంతుఁడగుచు నత్యాదరమున
బాహ్యమంతయు మఱచి యభ్యంతరమున
సంతసంబందు వరయోగి సంతతంబు. 261

గీ. కాన మానవు డన్యమార్గంబునందుఁ
దెలివి వర్జించి రూఢి వర్తించెనేని
ధనము వాంఛించి, విధిలేని తావువెదకు
నతనిరీతిని విఫలత్వమందుఁబిదప.

సీ. క్రమమునఁ గర్మమార్గమున వర్తింపుచు
ఫలమంతయు మదర్పణము సేసి
మన్నామ మనయంబు మదిలోనఁ దలఁపుచుఁ
దుదిముట్ట మద్భక్తిఁ బొదలిబొదలి
సత్సంగతులఁ బొంది షడ్గుణైశ్వర్య సం
పన్నుఁడనౌ నన్నుఁ బరమయోగి
చిత్తాంబుజాంతర స్థితునిగాఁ దలపోసి
వితతమల్లక్షణాం కితుఁడవగుచు

గీ. మత్ప్రియంబుగ ధర్మకామముల నెప్పు
డాచరింపుచు మత్పరాయణుఁడవగుచు
నఖిలజగమును మద్రూపమని యెఱింగి
పుడమిలోపలఁ జరియింపు భూసురేంద్ర. 262

వ. అని యశోదానందనుండు మందహాసంబునఁ బలికిన ధరణీసురుం
డిట్లనియె. 263

క. ఏ విధమున నీ రూపము
భావంబునఁ దెలియవచ్చు, భక్తియనఁగ నే
భావంబున నుదయించును
శ్రీవర నాకానతిమ్ము చిత్రచరిత్రా. 264

చ. అనిన ధరాసురేంద్రునకు నావసుదేవకుమారుఁ డిట్లనున్
వినుము మునీంద్ర, భావమున వీక్షణసేయుము, నన్ను భక్తితోఁ
గనకమయాంశుకోజ్జ్వలునిగా, జలజాంబుజ ♦ శంఖనందకా
భినుతకరాబ్జుగా విమలబింబఫలాధరుగా నుదారతన్. 265

♦ ఈప్రయోగము తాళపత్రమున నిట్లనే యున్నది.

వ. మఱియు సకలజీవులయందు ♦ కృపాళుండవై సత్యంబు దప్పక సర్వదేహులయందు సమత్వంబు భజియించి పరోపకారబద్ధకచ్ఛుండవై కామాహత బుద్ధిసమేతుండవై నిత్యశుచిత్వంబు నొంది పరార్థవిత్తాదులయం దీహమాని మితాహారభోజనుండవై ధైర్యంబు దప్పక శత్రుషడ్వర్గజయంబు కలిగి మత్పరాయణుండవై మత్పూర్వకథిత కర్మంబుల నాచరింపుచుఁ దత్ఫలంబు మదర్పణంబుగాఁ జేయుచు వర్తింపుచు మద్భక్తులను భాగవతజనదర్శన స్పర్శనార్చనంబులను, దత్పరిచర్యానుకీర్తనంబులను మజ్జన్మకర్మకథనంబులను, మత్కథాశ్రవణంబునను మత్సన్నిధానంబునం బ్రవర్తించు గీతతాండవవాదిత్రాదిమహోత్సవసందర్శనంబులనుం గోరుచు మచ్చేష్టుండవై మచ్చరణుండవై దేహపతనపర్యంతంబు పరిభ్రమించి యంత్యకాలంబున మద్రూపధరుండవై మత్సాయుజ్యంబుఁ బొందు. నివ్విధంబున వైదిక తాంత్రికరూపంబులైన మదీయవ్రతధారణంబును, మన్నిలయోపలేపన మార్జనరచనావిశేషంబులును భక్తిసమేతుండవై చేయుచుండవలయును. భాస్కరుండును, నగ్నియు, విప్రుండును, ధేనువును, వైష్ణవుండును, నాకాశంబును, వాయువును, నుదకంబును, భూమియు, నాత్మయు నాఁబరఁగు నీ పదియును మత్పూజాస్థలంబులు, ఇందు వేదంబులచేత సూర్యమండలంబును, హోమద్రవ్యంబులచేత ననలంబును, నాతిథ్యంబున విప్రోత్తమును, బాలఘాసకబళంబులచేత ధేనువులను, సత్కారంబులచేత విష్ణుభక్తులను, ధ్యానంబుచేత హృదయాకాశంబులను, ముఖ్యబుద్ధిచేత వాయువును దోయపురస్కృతద్రవ్యంబులచేతఁ దోయంబును మంత్రాదులచేత స్థండిలంబులను, బూజసేయుచు శంఖచక్రశార్ఙ్గగదానందకాద్యాయుధధరుండనైన నన్ను ధ్యానంబు సేయుచు సంచరింపంగవలయును.

♦ పాఠాంతరము :—జీవంబులందు.

ఏకాదశస్కంధము.

— హరిభట్టారకుండు —

క. మును బ్రహ్మాదికుమారుం
డును, శుక సనకాదిచారణులు యాదవులుఁ
అనవరత భక్తియోగం
బునఁ బొందరె మత్పదంబు భూసురవర్యా. 267

క. వినుతింప భక్తియోగం
బునకును సరిరామ, దానమును, దీర్ఘంబుఁ
ఘనమైన తపము యాగం
బును వ్రతనియమాములైనఁ బుణ్యచరిత్రా. 268

సీ. గంధర్వయక్షనాగములు దైతేయులు
సిద్ధు లప్సరసలు సిద్ధపతులు
మృగములు గుహ్యకుల్ ఖగ యాదనాదులు
బాణుండు బలియుఁ గుబ్జయును, యజ్ఞ
పత్నులు, గోపికల్ పరికింప సుగ్రీవ
హనుమ దాదులు, విభీషణుఁడు గృధ్రి
మయ ముసీందాద్రిదు లధ్యయనంబు వర్జించి
సవడి నిత్యోపవాసములు మాని

గీ. నిత్యకర్మాదివిధుల నసత్య మనుచు
సంతతాధ్వరమార్గంబు చక్కఁబోక
ముదముతోడుకొ సత్సంగమున మదీయ
లోకమందున వసియింతు రేకమతిని 269

ఉ. శీరకరుండు నేను నతిచిత్రరథంబుల నెక్కి వేడ్కన
క్రూరునితోడుతన్ మధురకున్ జనువేళ సమస్తగోపికల్
మారునిబారిఁ జిక్కువడి మమ్ములఁ బాసిన జాముఁ బుత్తు రం
భోరుహజాతకల్పముగ భోజనభూషణవాంఛ జాఱ్చినన్. 270

క. ఆ రమణులు నిజపతులను
నారూపముగాఁ దలంచి నయమార్గములన్
వారలతోఁ గ్రీడించెద
రారయ మద్భ[illegible] సహితలై విప్రవరా. 271

క. ఈ రీతిని గోపిక లవి
కారంబున భక్తియోగ కలితోద్యమలై
నేరుపున నన్నుఁ బొందిరి
యారయ నీక్షింప భక్తి కన్యము గలదే. 272

ఆ. సుతధనాదులందు సతులందు గృహమందు
దేహమందు మిగుల నీహ మాని
భక్తి కలిగి చిత్తభవనంబులోపల
శరణు వొందు నన్ను సంయమీంద్ర. 273

వ. ఈ విధమున నానతిచ్చిన వాసుదేవునకు మునివరుం డిట్లనియె. 274

క. శ్రీవల్లభ కమలాసన
బావాంబుజమధ్యనిలయ పావనచిత్తం
బె విధమున భ్రమియించును
దేవాధిప నాకు నానతీయఁగవలయున్. 275

వ. అని పలికిన ధరణీసురునకు శౌరి యిట్లనియె. మునీంద్రా, దారుమధ్యమానం బగు ననలంబు సూక్ష్మరూపంబున జనియించి సమిత్సమేధితం బగు క్రమంబున సూక్ష్మతరంబున మద్రూపంబు గుణవర్ధితంబై భూతం

బుల గ్రసియించు. జీవుండు సకలదేహాంతరగతుండై యచ్ఛేద్యుండై యదాహ్యుండై యశోష్యుండై వర్తించు. ఈ జీవుండు సంసారచక్రపరిభ్రమితుండై జన్మావ్యయంబులఁ బొందుచుండు. అట్టి పురాతనంబైన సంసారమహీరుహంబు కర్మాత్మకంబై శతమూలసమేతంబై నాళత్రయంబు కలిగి పంచస్కంధవిశాలంబై పంచరస ప్రసూతిజనకంబై దశైకశాఖావిస్తృతంబై సుపర్ణద్వయ సేవితంబై ఫలద్వయవిరాజితం బగు. అం దొకఫలంబును గ్రామచరులును మఱియు నొక్కఫలంబు నరణ్యవాసులును భుజియింతు రివ్విధంబున బహువిధంబై మాయారూపంబగు నీ సంసారమహీరుహంబును సద్గురుసేవామూలంబున సంభవించు విద్య యను కుఠారంబున మొదలు ముట్టం దునిమి యప్రమత్తుండవై యాత్మ నాత్మతోఁ గూర్చి కర్మంబుఁ బరిత్యజింపవలయు నని యశోదానందనుం డానతిచ్చిన మఱియు ని ట్టనియె. 276

సీ. సత్వరజస్తామసములు నాఁ బరగును
సద్గుణత్రయమందు సత్త్వగుణము
సుజ్ఞానజనకమై శుభదాయకం బగు
నది గాక సాత్త్వికం బైన యట్టి
సకలధర్మమ్ములఁ జరియింపవలయును
బహువిధంబుల మదర్పణము గాఁగ
నా రజోమూలమై నట్టి ధర్మంబులు
చర్చింపఁగాఁ బునర్జననహేతు

గీ. వందుఁ దామస ధర్మంబు లఖిలనరక
కారణంబులుగాన, నీ క్రమముఁ దెలిసి
నరుఁడు సాత్త్వికమూల మై నట్టి ధర్మ
మాచరింపంగవలయు విఖ్యాతితోడ. 227

వ. అని పలికిన సత్యభామావల్లభుఁ డి ట్లనియె. 278

క. సనకాదుల కే మూహం
బునఁ జెప్పితి వఖిల యోగమును దద్రూపం
బనఘు రమాధిప నాకును
వినవలయు మనములోన వేడ్కఁ దలిర్పన్ 278

చ. అని ముని పల్కఁ నంత విబుధాహితఖండనుఁ డాన తిచ్చె ని
ట్లనఘ మునీంద్రవర్య సనకాదులు పూర్వవిధాతమానసం
బున జనియించి తత్త్వము సమున్నతితో నెఱుఁగంగఁ గోరి, వా
రనుమతి బ్రహ్మఁ జేరడిగి రందఱు నొక్కెడఁ బ్రశ్నబీజమున్. 279

ఆ. కోరి చిత్తమందు గుణములు వర్తించుఁ
దద్గుణంబులందుఁ దనరుఁ జిత్త
మా యుభయములోన నన్యోన్య సంత్యాగ
మెట్లు సేయవచ్చు హేమగర్భ. 280

సీ. సనకాదు లీ విధంబునఁ బ్రశ్నఁ జేసిన
బ్రహ్మజ్ఞుఁ డైన యా పద్మభవుఁడు
పరువడిఁ దత్కృత ప్రశ్నబీజము గాన
లేకుంట నెఱిఁగి నే లోకభర్త
కీ ప్రశ్నబీజంబు నెఱుఁగ జెప్పఁగఁ గోరి
హంసరూపముఁ దాల్చి యచట కరుగ
నా మునీంద్రులు నాకు నర్ఘ్య పాద్యము లిచ్చి
పాదాభివందనఁ బరగఁ జేసి

గీ. బ్రహ్మ మొదలైన సనకాది బ్రహ్మమునులు
తత్త్వ జిజ్ఞాసు లై నన్ను ♦ దగ్గ అడిగి
నంత వారల కేఁ జెప్పినట్టి యోగ
మంతయును నీకు నెఱిఁగింతు నాదినుండి. 281

♦ దగ్గఱి + అడిగినంత. క్త్వార్థక సంధి

వ. అది యె ట్లనిన.

సీ. నానా మన శ్రోత్ర నయన యుగ్మముచేత
నెఱి గృహ్యమాన మై నిలుచు నెయ్య
దా పదార్థం బనిత్యంబుగా నెఱుఁగుఁడు
బ్రహ్మంబు జగ మని రమణఁ దెలియుఁ
డా బ్రహ్మ మఖిల భూతాంత ర్నివాసి యై
వర్తించు సాక్షి యై వానియందు
దేహి కర్మార్జిత దేహంబు ధరియించి
శాంతుఁ డై సంసార చింత మాని

గీ. మమత వర్జించి తుర్యాశ్రమస్థుఁ డగుచు
నిర్మల జ్ఞాన నియతుఁ డై నెమ్మితోడ
యోగ మార్గాధిరూఢుఁడై యుండె నేని
మ త్పదంబున ♦ వసియించు మాన్యుఁ డగును. 284

వ. మరియు దేహి స్వప్నగతుం డై పదార్థ దర్శనంబు సేసినట్లు జాగ్ర దవస్థం దోఁచిన యవి నిత్యంబులు గావు. యోగి లోకమందు మదిరాపానంబుఁ జేసి మదాంధుఁ డైనవాఁడు పరిధానాంశుక పాతనాపాతసంబుల నెఱుంగని చందంబున దైవకృత్యంబు లైన నిజ దేహ స్థితి నాశనంబుల నెఱుంగఁడు. కర్మానుభవ సమాప్తి పర్యం తంబు దేహంబు వర్తించు నని సనకాదులకు సాంఖ్య యోగం బుపదేశించి వారిచేఁ బూజితుండ నై పరమనిలయంబున కరిగితి నంత నీ యోగంబును విధాత యెఱింగి భృ గ్వాదులకును; బ్రహ్మ ఋషులకును జెప్పె. వారు దేవ దానవ గంధర్వుల కుపదేశించిరి. త న్మూలమున మర్త్య లోక వాసు లభ్యసించిరి. ఇ వ్విధంబునఁ

♦ వరించు. వ్రాఁత ప్రతి.

బరంపరానుగతం బగు సాంఖ్య యోగం బెఱింగి సమ్యగ్జ్ఞాన సమే
తుఁడవై పుణ్యదేశ నదీ వన పంచారంబు లాచరింపు మని యాద
వేంద్రుం డానతిచ్చిన నుద్ధవుం డి ట్లనియె. 285

క. పర కాంతా ధనముల పైఁ
దిరుగాడెడు చిత్త మెట్లు త్రిదశేశ్వర నీ
వర రూప మందు నిలుచును
దిరముగ నిది నాకు నానతీయఁగవలయున్. 286

వ. అని పలికిన ధరణీసుర సత్తమునకుఁ బద్మనాభుం డి ట్లనియె. 287

ఉ. కొందఱు ధర్మ మార్గములఁ గొందఱు సంపదఁ గొంద ఱర్థమున్
గొందఱు నిత్యదానములఁ గొందఱు కీర్తులఁ బుత్రదారలన్
గొందఱు సంతతాధ్వరముఁ గొందఱు తీవ్ర తపఃక్రియాదులన్
గొందఱు కామ యంత్రములఁ గోరుచునుందురు మోహితాత్ములై

క. శ్రీ రమణుం డగు నను మదిఁ
గోరి భజింపంగ లేక కుపథంబులపై
నేరుపు చెడి వర్తింపుదు
రీ రీతిని నరులు మోక్ష హిత విరహితులై. 289

ఆ. నీరసంబు లైన భూరుహంబుల నగ్ని
మోచి నీరుగా దహించు నట్లు
మాన్య మైన యట్టి మ త్పాద యుగ భక్తి
పాపసమితిఁ జెఱచుఁ బంతముగను. 290

క. ఒకవంక నాఁగు నగు వే
ఱొకచో గానంబు సేయు నుబ్బిన వేడ్కన్
సకలంబు విష్ణుమయ మని
ప్రకటంబుగ మ త్పదాబ్జ భక్తుఁడు దెలియున్. 291

సీ. హరిభక్తి గలవాని చరణ రేణు చయంబు
సోఁకిన భూమెల్ల శుద్ధి పొందు
హరిభక్తి గలవాని కన్నంబుఁ బెట్టిన
నరు నింట 1. వేడుకనారగింతు
హరిభక్తి సంపన్నుఁ డగువాని సేవింపఁ
బాప తూలాద్రులు భస్మ మగును
హరిభక్తి సంయుక్తుఁ డగువాని వెనువెంట,
దిరుగు లాడుచు నుందుఁ దెలివి పెడక

గీ. వ్రతము లైనను సంతత క్రతువు లైన
ధర్మ మైనను బహువిధాధ్యయన మైన
నీడు జోడుగ మద్భక్తితోడ నెపుడు
2. సవతు రా నేర వెచ్చోట సంయమీంద్ర 292

గీ. భోగ వాంఛతోడఁ బొదలెడి చిత్తంబు
భోగ్య వస్తు సమితి పొందుఁ గోరుఁ
దనివి లేక నన్నుఁ దలఁపుచు వర్తించు
మనము మత్పదాబ్జముననె నిలుచు.

శా. కాంతా సంగము మాని సంతతము నేకాంత ప్రదేశంబునన్
శాంతుండై ధన దార మోహ కలితేచ్ఛా వర్జితుండై రమా
కాంతుం డే నను నెప్డుఁ బ్రేమమున మోక్షప్రాప్తికై యోగి శు
ద్ధాంతః పద్మమునం దలంపవలయున్ హర్షోల్లసత్స్వాంతుఁడై.

మ. హరి యీ రీతిని నానతిచ్చిన మునీంద్రాగణ్యుఁ డా పంకజో
దరుతో ని ట్లనియెన్ సమస్తజగదాధారప్రపన్నార్తినం
హర యెవ్వాని మనంబులోఁ దలఁచి యోగారూఢుఁ డింద్రాది దు
స్తర యుష్మత్పద నాసిమై తనరుఁ దద్ధ్యానంబు వర్ణింపవే. 294

1. నె భోజనంబు సేతు వ్రాఁతప్రతి.
2. సమత గానేరవు. వ్రాఁతప్రతి.

వ. యి వ్విధమ్మున ధ్యాన యోగం బడిగిన ధరణీసురో_త్తమునకు
యదు పుంగవుం డి ట్లనియె. 295

సీ. శాంతుండై నియతి నచ్ఛాంతంబు నేకాంత
మున సమాసీనుండై ముదముతోడ
హ_స్తంబు లూరు ద్వయంబునఁ గీలించి
నాసాగ్ర విన్య_స్త నయనుఁ డగుచు
హృదయ నాళంబులో నుదయార్క సమకాంతి
కలిగిన పద్మ కుట్మలము మిగుల

గీ. వికసితం బైన దానిగా వీక్ష చేసి
కర్ణికా మధ్యమంబునఁ గ్రమముతోడ
విమల చంద్రాగ్నిరవి మండలముల నిలిపి
త ద్విభావసు మండల స్థానమందు. 296

వ. మఱియుఁ ద_ప్త కాంచన సంకాశ దివ్య దేహుండును, కటిఘటిత
రత్న ఘంటికా సమంచిత పీతాంబ రాలంకృతుండును, కమలాయత
కుండల ద్వయ దీ_ప్తి శ్యామలిత కపోల ద్వయ విరాజమాన వద
నుండును, చంపక ప్రసూన సమాన నాసా లంబిత మౌ_క్తిక ధవళి
తాధరుండును, కౌ_స్తుభ శ్రీవత్స వనమాలాలంకృతుండును, బహు
విధ రత్న విచిత్ర భూషా సమేతుండును, రత్న కిరీట దేదీప్యమా
నుండును, బాహు చతు ష్కోపశోభితుండును, శంఖ చక్ర, గదా
నందనాద్యనేకాయుధ ధరుండును, మరకతమణి నూపుర ద్యుతియు
ద్యుతి పిశంగీకృత పాదాబ్జుండును, కరుణారస పరిపూర్ణుండును,
మానాంక నివాస కమలాలోకన కుతూహల పరితుష్ట హృదయుం
డును, కనక సింహాసన సమాసీనుండును, నైన నన్ను భావించి సం
తసంబున ధ్యానంబు సేయవలయును.

ఏకాదశ స్కంధము

హరిభట్టారకప్రణీతము

క. ధారుణిం బెక్కగు నాయుప
తారంబులు గలవు నరుఁడు దన చిత్తములో
నే రూపమంద రుచి గల
దా రూపము దలఁప వలయు నభ్యాసమునన్.

ఆ. పరమ యోగివరులు పరతత్త్వ మైనట్టి
నన్ను విమల చిత్తనలినమందుఁ
దనివి లేక యేకతంబుగాఁ దలఁచినఁ
బొంద రెచట జన్మముల మునీంద్ర !

వ. మరియు యోగంబునకు నష్టాదశధారణావిశేషంబులు గలవు. అం దెనిమిది మత్ప్రధానంబులై గుణహేతువు లగు, అణిమయు, మహిమయు, లఘిమయు, నిందియప్రాప్తియు, శ్రుతదృష్టంబుల యందుఁ బ్రకాశ మగు శక్తియుఁ బ్రేరణంబు నీశత్వంబు ననఁ బరగు నీ యెనిమిదియును యోగసిద్ధకారణంబు లని యోగశాస్త్రజ్ఞులు చెప్పుదురు. ఇంద్రియంబుల స్వేచ్ఛావిహారంబు మాన్చి, మనంబు నం గూర్చి, మనంబు నాత్మయందుఁ దగులం జేసి యాత్మ నాత్మ తోఁ గూర్చి బ్రహ్మమార్గంబున శరీరత్యాగంబు సేయవలయు. యోగసిద్ధిపారగుఁ డైన మానవోత్తమునకు నితర ధర్మానుసంధానం బు వలదు. తొల్లి కురుపాండవ యుద్ధానంతరమున భీష్ముండు శరతల్ప గతుం డై యోగధారణారూపం బడిగిన నతనికి నేఁజెప్పిన రూప లక్షణంబు చెప్పెద. చరాచరరూపం బైన జగంబులందుఁ దదాకా రంబు దాల్చి భూతంబులయం దాధారభూతం బై సూక్ష్మంబుల యందు జీవుండును, దుర్జయంబులయందు మనువును, దేవర్షుల యందు నారదుండును, ధేనుగణంబులయందుఁ గామధేనువును, సిద్ధులయందుఁ గపిలుండును, బతగంబులయందు సుపర్ణుండును, బ్రహ్మలయందు దక్షుండును, పితృగణంబులయం దర్యముండును,

దైత్యులయందుఁ బ్రహ్లాదుండును, నక్షత్రౌషధులయందుఁ గళానిధియును, గజంబులయం దైరావతంబును, దురంగంబులయం దుచ్చైశ్శ్రవంబును, దర్వీకరంబులయందు వాసుకియును, మృగంబులయందు సింహంబును, నాశ్రమంబులయందు యత్యాశ్రమంబును, వర్ణంబులయం దకారంబును, నదులయందు గంగయు, సాగరంబులయందు క్షీరసాగరంబును, ఆయుధంబులయందు ధనువును, గిరులయందు మేరుశైలంబును, వనస్పతులయం దశ్వత్థంబును, నోషధులయందు యవధాన్యంబును, యజ్ఞంబులయందు బ్రహ్మయజ్ఞంబును, వ్రతంబులయం దహింసయు, యోగంబులం దాత్మసంరోధంబును, స్త్రీలయందు శతరూపయు, మునులయందు నారాయణుండును, యుగములందుఁ గృతయుగంబును, సిద్ధులయందు దేవళుండును, ధర్మంబులయందు సన్న్యాసంబును, గోప్యంబులయందు సత్యంబును ఋతువులయందు వసంతంబును, మాసంబులయందు మార్గశీర్షమాసంబును, నక్షత్రంబులయం దభిజిన్నక్షత్రమును, భగవదాకారంబులయందు వాసుదేవుండును, గింపురుషులయం దాంజనేయుండును, జయశీలంబు లగు నాయుధములయందు సుదర్శనంబును, రత్నంబులయందుఁ బద్మరాగంబును, దానంబులయం దన్నదానంబును, తిథులయం దేకాదశియును, నీతులయందు వైష్ణవుండును నై వర్తింతు. ఇవి మద్విభూతులుగా నెఱుంగుము. మరియు, నింక జగంబులయందు నే వస్తువులం దెయ్యవి మించు చూపు నవి మద్రూపంబులుగా నెఱుంగవలె నని పుండరీకాక్షుం డానతిచ్చిన విప్రవరుం డిట్లనియె.

క. అర్ణవరశనానాయక
వర్ణితసుగుణాభిరామ వైభవ! నాకుఁ
వర్ణాశ్రమ ధర్మంబులు
నిర్ణయముగ నానతిమ్ము నిత్యచరిత్రా!

వ. అని పలికిన సర్వంసహా సురేంద్రునకు నారాయణుం డిట్లనియె.

సీ. కృతయుగంబందు సత్కృతుఁడనై
హంసరూపంబున నలరియుందు
ఆ యుగంబున ధర్మ మంతయు వృషరూప
మున వృద్ధిఁబొందును దినదినంబు
త్రేతాయుగంబునఁ జాతురి నా ధర్మ
మంతయుఁ బాదత్రయమునఁ దనరు
ద్వాపరంబందుఁ బాదద్వయంబున నది
వర్తించు నెచ్చోట వరుసచెడక.

గీ. బలిమి నొందక కలియుగంబందుఁ బాద
మాత్రమున నుండి యదియును మాసిపోవు
నీ విధంబున ధర్మంబు నేపు దప్పి
యుగయుగంబున వర్తించు నుర్విమీఁద.

సీ. ఆరయ వక్త్రబాహూరుపాదములందు
రమణ విప్రాది వర్ణములు పుట్టె
యజ్ఞంబు సత్య మధ్యయనంబు శమమును
విప్రధర్మంబులై వెలయుచుండు
దాన మాస్తిక్యంబు దయయును శౌర్యంబు
క్షత్రధర్మంబులై జరుగుచుండు
నియమంబు శాంతి వాణిజ్య గోరక్షణా
దులు వైశ్యధర్మముల్ తెలిసిచూడ.

గీ. విప్రసేవయు దానంబు విష్ణుభక్తి
స్వామికార్యంబు మాయగాఁ జరుపకుంట
జయము చేకొంట శత్రులసమయఁజేయు
టరయ నివి శూద్రధర్మంబు లన్నిదిశల.

ఆ. హింసచేయకుంట హితవాచరించుట
దానగుణము శాంతదయయుఁ గలుగు
టనృతమాడకుంట హర్షంబునొందుట
వరుస నివియ సర్వవర్ణసమము.

వ. మరియు నందు బ్రహ్మవర్ణంబుల బ్రహ్మచారి గృహి వానప్రస్థ యత్యాశ్రమభేదంబుల నాల్గువిధంబు లయ్యె. నా యాశ్రమంబుల యందు యథాకాలవిహితోపనయనాది సంస్కారసంస్కృతత్వంబును, మౌంజీకృష్ణాజినోపవీతదండకమండలుధారణంబును, నింద్రియజయంబును, గురుశుశ్రూషణంబును, నిత్యశుచిత్వంబును, భిక్షాచరణంబును, స్వాధ్యాయపఠనంబును, సర్వసమత్వంబును, నాఁదగు నివి బ్రహ్మచారి ధర్మంబులు. పుణ్యతీర్థస్నానంబును, భూతదయయును, బ్రహ్మయజ్ఞంబును, దేవర్షిపితృతర్పణంబును, నగ్నిహోత్రంబును, దర్శపౌర్ణమాసియు, నౌపాసనవైశ్వదేవాది నిత్యక్రియాచరణంబును, శ్రాద్ధనియమంబును, దేవతారాధనంబును, స్వభార్యయందు ఋతుకాలగమనంబును, దానంబును, బ్రతిగ్రహంబును, నతిథిపూజనంబును, నివి గృహస్థధర్మంబులై పర్యవసించు. శిలోంఛధాన్య సంగ్రహంబును, జటావల్కలధారణంబును, నిత్యనైమిత్తిక కర్మాచరణంబును, కామ్యనిషిద్ధకర్మ పరిత్యాగంబును, భూతదయయును, సుఖదుఃఖ సమత్వంబును, మదీయసేవా నియమంబును, వానప్రస్థధర్మంబు లనఁబరగు. కౌపీనాజిన దండకమండలుధారణంబును భిక్షాచరణంబును, బ్రహ్మజ్ఞానంబును, బ్రహ్మచర్యంబును, బరమాత్మదర్శనంబును, బుత్రదారాదిస్నేహ విసర్జనంబును, రిపుషడ్వర్గజయంబును, బుణ్యతీర్థాశ్రమ పర్యటనంబును, మన్నామస్మరణంబును, మదాకృతి ధ్యానంబును, సర్వకర్మ పరిత్యాగంబును నివి యతిధర్మంబు లనఁబరగు. నీ యాశ్రమముల యందుఁ దుర్యాశ్రమంబు నా స్వరూపంబుగా నెఱుంగుము. అట్టి యత్యాశ్రమస్థుండు పుత్రదారధనాదులతోడి సంగమును బరిత్యజించి గ్రీష్మకాలంబునం బంచాగ్ని

మధ్యంబందును, వర్షాకాలంబున వర్షంబుల యందును, శిశిరంబునఁ గంఠదఘ్నసలిలంబులయందును దపము సేయుమఁ జాతుర్మాస్యాదులయందుఁ గాలపక్వపదార్థంబు లనుభవించుచు సాత్మారోపితాగ్ని సమేతుండై నఖచ్ఛేదనంబు పరిత్యజించి యనిందిత గృహంబుల యందు భిక్షాటనంబు సేయుచు,దృష్టిపూతం బగు మార్గంబున గమనం బాచరింపుచు, వస్త్రపూత జలపానంబు సేయుచు, సత్యపూతం బగు వచనంబులు పల్కుచు,రిపుషడ్వర్గ జయంబు గల్గి, విరక్తుండై, యేకాంతసమాసీనుండై, మదాకృతిధ్యానసుఖం బెఱింగి, యెఱుక గలిగియును బాలుని చందంబునఁ గ్రీడించుచు, గుశలుండయ్యును జడునిమాడ్కి సంచరించుచు,జ్ఞానంబు గల్గియు నున్మత్తుని రీతిఁ బ్రవర్తించుచుఁ బాషండ సంగమంబు పరిత్యజించి, పశువు క్రమంబునఁ బరులయందు వైరంబు సేయక ప్రాణధారణ మాత్రంబు నీరసాహారంబు భుజియింపుచు, దుఃఖోదకంబులైన కామంబుల యందు సంజాత వైరాగ్యుండై, గురుసేవాపరిజ్ఞాన తత్త్వసారుండై, మద్భక్తి సంయుక్తుండై మోక్షమార్గంబు చింతించుచు వ ంపవలయు.

క. ఆ యతివరుఁ డీ జగమును
మాయారూపం బటంచు మదిఁ దలఁచుచు న
న్యాయంబు విడిచి దేహ మ
పాయం బని యెఱుఁగవలయు బ్రహ్మవిధిజ్ఞా.

క. జ్ఞానం బెక్కువ నరునకు
జ్ఞానంబున ముక్తి గలుగు జ్ఞానముచే దు
ర్జ్ఞానంబు మాసిపోవును
జ్ఞానంబునఁ గీడు గలదె జగములలోనన్.

గీ. ఆత్మ యను పేరఁ దనరుచున్నట్టి యనల
మందు నధ్యాత్మ యను నాజ్య మమర వేల్చి
జ్ఞానయజ్ఞంబు చేసిన జనుల కెల్ల
కలుగు మోక్షంబు నిక్క మీ కథ మునీంద్ర.

చ. సమరములోన బాంధవుని
జక్కఁగఁ జేసి యమాత్మజుండు చి
త్తమున విరక్తి కల్గి పరి
తాపము నొందుచు నన్ను మోక్ష ధ
ర్మములను భక్తితో నడుగఁ
గ్రమ్మఱఁ జెప్పినయట్టి మోక్ష ధ
ర్మములను నీకుఁ జెప్పెద ధ
రామర వీనులు హర్ష మందగన్

క. అజ్ఞాన ముడిగి కేవల
సుజ్ఞానము బొడము దాక సువిధిజ్ఞుండై
యజ్ఞాదికర్మసమితి మ
దాజ్ఞను జరుపంగవలయు నఫలాశుండై.

శా. ఆ యజ్ఞాదులు చేసి తత్ఫలముపై
నాసక్తి వర్జించి మ
న్మాయామోహితమైన యీ జగములో
మధ్యస్థుఁడై కర్మ మా
ర్గాయాసంబు పరిత్యజించి నరుఁ
డత్యంతాత్మ యోగంబునన్
గాయం బేర్పడకుండఁ దన్నువలయున్
సంసార బాహ్యస్థుఁడై.

గీ. స్నాన యాగ దాన తర్పణంబులు మాని
పుత్రదారవిత్తబుద్ధి మాని
గర్వ ముడిగి సర్వకర్మముల్ జరుపక
తలఁపులోన నన్ను దలఁపవలయు.

వ. అని, ఇవ్విధంబునం జక్రి నిర్వక్రి సమ్యగ్జ్ఞానప్రకాశకరంబు లైన వచనంబులు పల్కిన ధరామరముఖ్యుండు సంతసించి యి ట్లనియె.

క. తెలియనివి గొన్ని మాటలు
గల వడిగెద భువనవంద్య కళ్యాణసము
జ్జ్వల రూప నాకుఁ గ్రమ్మఱఁ
దెలుపుము చిత్తంబులోనఁ దెలివి తలిర్పన్.

సీ. యమ మెన్నివిధములు శమ మన నెయ్యది
దమ మేది ధృతి యేది దాన మేది
తప మే విధంబు సత్యత్యాగ ధన యజ్ఞ
దక్షిణావిద్యలుఁ దనర నెవ్వి
లక్ష్మిహ్రియు సుఖ దుఃఖ లజ్జ లనా నెవ్వి
పండితమూర్ఖు లే పగిది వారు
మార్గోత్పథంబుల మహిమ లే విధములు
స్వర్గనారకముల జాడ లెవ్వి.

గీ. బంధు లెవ్వారు గృహమేధి పరగ నాఢ్యుఁ
డనఁగ నెవ్వఁడు ఘన దరిద్రాంధకార
సహితుఁ డెవ్వఁడు నాథుఁ డే జాడవాఁడు
దీనమందార యివి నాకు నానతిమ్ము.

వ. అనిన విప్రవరునకు గోపికావల్లభుం డి ట్లనియె.

క. నీ వడిగిన యీ ప్రశ్నల
కే వంకను నవతు లేద యీ భావము నీ
భావంబున గొడఁబడ సం
భావన నెఱిఁగింతు నీకుఁ బటువాక్ప్రౌఢిన్.

వ. ఆకర్ణింపు మది యె ట్లనిన నహింసయు, సత్యంబును, కార్యరాహిత్యంబును, అసంగమంబును, అసంచయంబును, ఆస్తిక్యంబును, బ్రహ్మచర్యంబును, మౌనంబును, స్థైర్యంబును, క్షమాభయంబు

లును, శౌచంబును, జపంబును, తపంబును, హోమంబును, అతిథి సత్కారంబును, మదర్చనంబును, తీర్థస్నానంబును, పరమయోజన కర్తృత్వంబును, తుష్టియు, ఆచార్యసేవనంబును నివి యమం బనం బరగు. సర్వేంద్రియనిగ్రహంబు శమంబు. శత్రుమిత్రాదుల యందు మాధ్యస్థ్యంబు భజియించుట దమంబు. జిహ్వోపస్థ జయంబు ధృతి. మూఢమతులకు జ్ఞానోపదేశంబు చేయుట దానంబు. కామత్యాగంబు తపంబు. సమదర్శనత్వము సత్యంబు, కర్మాసంగ మంబు త్యాగంబు, వైష్ణవధర్మార్జనం బిష్టధనంబు, మ ల్లక్షణం బెఱుంగుట యజ్ఞంబు, సూక్ష్మజ్ఞానం బడుగుట దక్షిణ, ప్రాణా యామంబును, నిశ్చలభక్తి, విద్యలనఁ దనరు శమాది గుణంబులు లక్ష్మి, ఆశారాహిత్యంబు సుఖంబు, కామసుఖాపేక్ష నిశ్చయం బగు దుఃఖము, బోధను వికర్మమంబులయందు ప్రవర్తనంబు మాన్పుట లజ్జ, బంధమోక్షణమార్గజ్ఞుండు పండితుండు, దేహాదుల యం దహంకారంబు బొందినవాఁడు మూర్ఖుఁడు, మద్భక్తిమార్గంబు చిత్త విక్షేపం బుత్పథంబు, సత్త్వగుణోదయంబు స్వర్గంబు, తమో గుణోదయంబు నరకంబు, గురువు బంధువుం డనాఁ బరగు, నిజ శరీ రంబు గృహంబు, గుణాఢ్యుం డాఢ్యుండు, తుష్టిలేని యతండు దరిద్రుండు, సర్వసంగ విరక్తుం డీశ్వరుండు, అని ప్రశ్నోత్తరంబు లిచ్చి వాసుదేవుండు మరియు నిట్లనియె.